# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 237 | శనివారం 23 -08 -2025 | పేజీలు : 12 | వెల-3




2లో

# విపక్షాల అభ్యర్థికి మేమెలా మద్దతిస్తాం

**ఎన్నికల ముందు నుంచీ ఎన్డీఏలోనే ఉన్నాం**
**కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నది మా ప్రభుత్వాలే**
**అలాంటప్పుడు మా మద్దతెలా ఆశిస్తారు?**
**ఓడిపోతామని తెలిసీ అభ్యర్థిని నిలబెట్టడం అవసరమా?.. ఇది 'ఇండీ' రాజకీయం: సీఎం**
**ఇది ఇండీ కూటమి రాజకీయం: చంద్రబాబు**
**ఢిల్లీలో ఎన్డీఏ అభ్యర్థితో మర్యాదపూర్వక భేటీ**

ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న టీడీపీ మద్దతును ఇండీ కూటమి ఎలా ఆశిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. గెలిచే అవకాశం లేకపోయినా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టి రాజకీయం చేస్తోందని విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీయే తరపున బరిలోకి దిగిన సీపీ రాధాక ృష?న్‌తో చంద్రబాబు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందరరేగా విలేకరులతో మాట్లాడారు. ఈ పదవి ప్రతిష'ను రాధాక ృష?న్ పెంచుతారని.. ఆయన దేశంలోనే గౌరవనీయుడైన నాయకుడని.. ఆయనకే టీడీపీ మద్దతు ఉంటుందని



## సమాజంలో జరుగుతున్న లోపాలను ప్రశ్నించడమే మనిషి హక్కు

**సమాజం అభివృద్ధికి యువత కృషి చేయాలి**
**మహబూబ్ బాషా,స్పెషల్ పోలీస్ డిఎస్పీ**

2లో

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

సమాజంలో జరుగుతున్న లోపాలను ప్రశ్నించడమే మనిషి హక్కు అని, సమాజం అభివ ృద్ధికి యువత క ృషి చేయాలని స్పెషల్ పోలీస్ డిఎస్పీ మహబూబ్ బాషా సూచించారు. శుక్రవారం కర్నూలు జిల్లా,కల్లూరు మండలం ఎంపీడిఓ కార్యాలయం బిసి స్టడీ సర్కిల్ లో %=+చీ% హ్యూమన్ రైట్స్ %డ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో

## దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్': నారా లోకేశ్



2లో

**యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్యం పోర్టల్**
**పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా పోర్టల్ ఉండాలన్న లోకేశ్**
**దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీకి అనుమతించాలని ఆదేశం**

## ఏపీలో ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..



2లో

**ఆగస్టు 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల ఉచిత పంపిణీ**
**మొత్తం 1.45 కోట్ల కుటుంబాలకు నాలుగు దశల్లో కార్డుల అందజేత**
**గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో రేషన్ షాపుల వద్ద పంపిణీ**
**క్యూఆర్ కోడ్, టోల్ ఫ్రీ నంబర్‌తో సరికొత్తగా స్మార్ట్ కార్డులు**
**పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు టెక్నాలజీతో చెక్: మంత్రి నాదెండ్ల**
**కొత్తగా 6.71 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన**

ఆంధ్రప్రదేశ్‌లోని రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్త అందించింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను



# కూటమి ప్రభుత్వంపై వైసీపీ విషం

## కన్నయ్య వెంటే కన్నతల్లి



**కృష్ణుడి అలంకరణలో మూడు నెలల అద్విక్ ,**
**ఆసుపత్రిలో మరణించిన తల్లి చైతన్య**
**కీసర టోల్‌గేట్ వద్ద రోడ్డు ప్రమాదం**
**మూడు నెలల పసికందు సహా తల్లి మృతి**
**బైక్‌పై వెళ్తుండగా వెనుక నుంచి ఢీకొన్న లారీ**
**పెద్దమ్మ ఇంట్లో నిద్రచేయడానికి వెళ్తూ శాశ్వత నిద్రలోకి..**
**హృదయవిదారకంగా విలపించిన బంధువులు**

2లో

# " కార్యాలయానికే పరిమితమైన ఏవో "

## రైతన్నలకు సలహాలు, సూచనలు ఇచ్చేదెవరు..?

**మండలంలో దాదాపు 10రోజులు ఏకదాటిగా కురిసిన వర్షం...**
**అధిక వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలు...**
**పంటల సంరక్షణకు మండల వ్యవసాయ అధికారి సలహాలు రైతన్నలకు కరువు...**
**ఆవేదనతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు...**

2లో

( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం ఆగస్టు 22









2లో

# పైసలిస్తేనే పని

- లేదంటే ఆ ఫైల్ కదలదు
- లంచావతారులుగా కొంతమంది అధికారులు
- వరుసగా ఏసీబీకి పట్టుబడుతున్నా మారని తీరు
- ప్రజల్లో చైతన్యం వస్తేనే అవినీతి అంతం

# పింఛన్‌పై ఫేక్ రచ్చ

**దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై అసత్యాలు**
**చెయ్యి ఉన్నా లేనట్టు నటిస్తూ వీడియో**

2లో

**వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త డ్రామా**
**సహజ మరణాలూ 'తొలగింపు' ఖాతాలోకే**
**జగన్ రోత పత్రికలో కట్టు కథలు**
**కూటమి ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యం**
**నిన్నటిదాకా అమరావతి.. నేడు పింఛన్లపై..**



2లో

# నేడు సీఎం చంద్రబాబు రాక

పల్లె వెలుగు
శనివారం 23-08 -2025

# విపక్షాల అభ్యర్థికి మేమెలా మద్దతిస్తాం

తేల్చిచెప్పారు. 'మేం ఎన్డీఏలో ఉన్నాం. వేరే అభ్యర్థికి మద్దతిస్తామని ఎలా ఆశిస్తారు? తెలుగుదేశం పార్టీ తెలుగు సమాజం కోసమే ఏర్పడింది. అది వేరే విషయం. లోక్‌సభ ఎన్నికల ముందు నుంచే మేం ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నాం. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలే ఉన్నాయి. అలాంటప్పుడు విపక్షాలు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మా మద్దతు ఆశించడం, మాట్లాడడం సరికాదు. మా పార్టీకి నీతి, విశ్వసనీయత ఉన్నాయి. దశాబ్దాలుగా ఈ విశ్వసనీయతను నిర్మించుకున్నాం. ఇప్పుడే కాదు.. ప్రారంభం నుంచీ నా వైఖరి మీకు తెలుసు. ఉపరాష్ట్రపతి చాలా గౌరవప్రదమైన పదవి. ప్రతిపక్షాలు ఇప్పుడు మరో అభ్యర్థిని ఎందుకు తెచ్చాయి? ఓడిపోతామని తెలిసీ అభ్యర్థిని నిలబెట్టడం అవసరమా? అది వారి రాజకీయం కానీ మేమిక్కడ రాజకీయాలు చేయడం లేదు. నాకు రాజకీయాలు ముఖ్యం కాదు. మాకు మెజారిటీ ఉంది.. సునాయాసంగా గెలవబోతున్నాం' అని విస్పష్టంగా ప్రకటించారు. ఎన్డీయే అభ్యర్థిగా రాధాకృష?న్‌ను తామంతా కలిసే నిర?యించామన్నారు. ఆయనతో ఎప్పటి నుంచో తనకు పరిచయం ఉందని.. ఇప్పుడు మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలియజేశానని సీఎం చెప్పారు. 'అభ్యర్థిత్వంపరంగా రాధాకృష?న్ ఉత్తమ అభ్యర్థి. ఈ విషయంలో రెండో ఆలోచన లేదు. ఆయనకు అందరూ మద్దతివ్వాలి. రాధాకృష?న్ దేశానికి గౌరవం తీసుకొస్తారు. అలాంటి వ్యక్తికి మద్దతివ్వడం చాలా ఆనందం. సంతోషకరం' అని తెలిపారు.

**అప్పుడు పీవీ కోసం త్యాగం చేశాం..** తెలుగువారు అన్నప్పుడు గెలిచే అభ్యర్థిని పెట్టుకోవాల్సిన బాధ్యత మిగతా పార్టీలకు ఉంటుందని చంద్రబాబు అన్నారు. గతంలో ఒకసారి టీడీపీ, కాంగ్రెస్ పరస్పరం పోరాడుతున్న సమయంలో.. తెలుగువారు అనే ఉద్దేశంతో నాటి ప్రధాని పీవీ నరసింహారావు కోసం నంద్యాల ఎంపీ సీటును త్యాగం చేసి, టీడీపీ మద్దతు పలికిందని తెలిపారు. ఆయన వెంట కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష?దేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాదరావు, మాగుంట శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంపై వైసీపీ విషం

నిత్యం ఏదో ఒకవిధంగా కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష'పాల్జేయడం కోసం వైసీపీ ఫేకులు కట్టుకథలు అల్లుతున్నారు. ఇందుకు ప్రతి సందరాన్నీ ముడిసరుకుగా వాడుకుంటున్నారు. తాజాగా దివ్యాంగ పింఛన్ల తొలగింపు అంశాన్ని వక్రీకరిస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను చేతులూ, కాళ్లూ లేని దివ్యాంగులుగా చూపుతూ, కూటమి ప్రభుత్వ నిర్వాకంతో పింఛన్లు పోయాయంటూ వీడియోలు చిత్రీకరించి జనంలోకి వదులుతున్నారు. సహజ మరణం చెందిన వారినీ పింఛన్ల తొలగింపుతో గుండె ఆగి చనిపోయినవారిగా చూపుతూ జగన్ రోత మీడియా కథనాలు వండివారుస్తోంది. వాస్తవానికి వైసీపీ హయాంలో అర్హులు కాకపోయినా ఆ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులకు భారీగా పింఛన్లు ఇచ్చారు. అప్పట్లో సుమారు 2 లక్షల మందికి దివ్యాంగ పింఛన్లు ఇవ్వగా, వీరిలో అధికశాతం బోగస్ సదరం సర్టిఫికెట్లతో పింఛన్లు పొందినవారే. ప్రస్తుతం ఈ పింఛన్లకు సంబంధించి వెరిఫికేషన్ జరుగుతోంది. సుమారు 80 వేలమంది బోగస్ సదరం సర్టిఫికెట్లతో పింఛన్లు పొందినట్లు గుర్తించారు. అయితే అనర్హులను మాత్రమే తొలగిస్తామని, అర్హులకు ఒక్కరికి కూడా పింఛన్ ఆపబోమని కూటమి ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ వాస్తవాన్ని మరుగుపర్చి వైసీపీ నేతలు, జగన్ మీడియా, వైసీపీ అనుకూల మీడియా పింఛన్ల తొలగింపుపై అసత్య ప్రచారాలకు తెరదీశాయి.

**జగన్ పత్రిక రోతరాతలు** జగన్ రోత పత్రికలో 20వ తేదీన 'పింఛన్ల కకావికలం' శీర్షికన ప్రధాన కథనం ప్రచురించారు. అందులో కృషా? జిల్లా మొవ్వ మండలం పెదపూడికి చెందిన మేడం లక్ష్మి అనే మహిళ దివ్యాంగ పింఛన్ తొలగించిన కారణంగా మరణించినట్టు రాశారు. వైసీపీ హయాంలో ఒంటరి మహిళ పింఛన్ పొందిన లక్ష్మి.. ఆ తర్వాత కంటి చూపు మందగించడంతో 60 శాతం వైకల్యం ఉన్నట్టు సదరం సర్టిఫికెట్‌తో దివ్యాంగుల పింఛన్ పొందింది. కూటమి ప్రభుత్వం ఇటీవ ల నిర్వహించిన వెరిఫికేషన్‌లో ఆమెకు 40 శాతం మాత్రమే చూపు మందగించిందని పేర్కొంటూ అనర్హురాలిగా తేల్చారు. చాలాకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె ఈ నెల 18న మృతిచెందింది. అయితే జగన్ మీడియా పింఛన్ తొలగింపుకారణంగానే మరణించిందంటూ ప్రచారం చేసింది. ప్రతీ పథకంపైనా తప్పుడు ప్రచారమేకూటమి ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని ప్రారంభించినా వైసీపీ, ఆ పార్టీ అనుకూల మీడియా అసత్య ప్రచారాలకు తెరదీస్తోంది. తల్లికి వందనం పథకా న్ని ప్రారంభించినప్పుడు లబ్ధిదారుల సంఖ్యలో భారీ కోత పెట్టారంటూ ఓసారి.. ఇంట్లో ఉన్న పిల్లలందరికీ ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదంటూ మరోసారి అస త్య ప్రచారాలు చేశారు. పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ విషయంలోనూ వైసీపీది ఇదే అక్కసు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని రూ.1000 పెంచింది. ఇదే వెయ్యి రూపాయల పెంపునకు వైసీపీ సర్కారు నాలుగేళ్ల సమయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ వర్తింపజేసింది. గత వైసీపీ ఓ ఇంట్లో కేవలం ఒక్కరికే ఇచ్చింది. ఇలా వైసీపీ సర్కారు కన్నా కూటమి ప్రభుత్వం ఎక్కువ సంక్షేమాన్ని ఇస్తూనే, మరోవైపు అభివృద్ధి పనులనూ పరుగులెత్తిస్తోంది. దీన్ని జీర?ంచుకోలేని వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోంది.

# సమాజంలో జరుగుతున్న లోపాలను ప్రశ్నించడమే మనిషి హక్కు






జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఆజాద్,జిల్లా ఉపాధ్యక్షులు పరమేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు.సమావేశా నికి స్పెషల్ పోలీస్ డిఎస్పీ మహబూబ్ బాషా,ఎపి ఇంచార్జి జి.విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయ కులు విజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్పెషల్ పోలీస్ డిఎస్పీ మహబూబ్ బాషా మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న లోపాల పట్ల ప్రశ్నించే స్థాయికి యువత అవగాహన పెంచాకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రశ్నించినపుడే సమస్యకు న్యాయం జరుగుతుంది అన్నారు.ప్రస్తు తం సమాజంలో ప్రశ్నించే గొంతు లేక ప్రజలు వివిధ రకాలుగా నష్టపోతున్నా రని, హింసించబడుతున్నారని ఆవేదన చెందారు.%=+చీ% హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ వారు ప్రజల తరపున నియమ నిబంధనలతో ప్రశ్నించే గొంతుగా మారి వారికి అన్ని రకాలుగా సహకారం అందిస్తూ సమాజ మార్పుకు కృషి చేయాలని సూచించారు.నేడు %=+చీ% హ్యూమన్ రైట్స్ %ఊ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా కమిటి బృందం తీసుకునే కార్యక్రమాలకు ఎల్లవేళలా తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు.ప్రజా సమస్యల పట్ల నిస్పక్షపాతంగా,నిస్వార్థంగా పని చేసినపుడే సమాజ సేవకులుగా చిరంజీవులుగా సమాజంలో మన్ననలు పొందుతారని పేర్కొన్నారు.ఎపి ఇంచార్జి విజయ్ కుమార్ మాట్లాడుతూ %=+చీ% హ్యూమన్ రైట్స్ %ఊ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా కమిటి నిర?యాలకు రాష్ట్ర కమిటీ అండగా నిలుస్తుందన్నారు. నిబద్ధతతో ప్రతి ఒక్కరు %=+చీ% హ్యూమన్ రైట్స్ %ఊ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయకులు వి.విజయ్ కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి బి. ఆజాద్ లు మాట్లాడుతూ %=+చీ% హ్యూమన్ రైట్స్ %ఊ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ సంస్థ నియమ నిబంధనలతో ప్రతి ఒక్కరిని సమానంగా చూస్తూ,వారి సమస్యల పరిష్కారం కోసం,ప్రజలను చైతన్యం చేయడం కోసం ఆయా ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలనీ చెప్పారు.ప్రతి ఒక్కరూ అసోసియేషన్ సంస్థ నిబంధనల మేరకు కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.అనంతరం డిఎస్పీ మహబూబ్ బాషా చేతుల మీదుగా కర్నూలు జిల్లా నూతన బాడీ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి.విజయ కుమార్,చిరంజీవి,

పాపన్న,నాగేంద్రుడు,పాణ్యం నియోజకవ ర్గం అధ్యక్షులు చిన్నస్వాములు,ఓర్వకల్ మండలం అధ్యక్షులు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నయ్య వెంటే కన్నతల్లి

విజయవాడకు చెందిన నవీన్, చైతన్యకు 2024లో వివాహమైంది. నవీన్ ఆటోడ్రైవర్. వీరిద్దరికీ మూడు నెలల కిందట బాబు జన్మించాడు. అద్విక్ అని నామకరణం చేశారు. తల్లి చైతన్య తన మూడు నెలల అద్విక్‌తో కానూరులోని తల్లి మరియమ్మ ఇంట్లో ఉంటోంది. గత శనివారం కృషా?ష్టమి సందఠరేగా బాబును కృష?డిగా అలంకరించి మురిసిపోయింది. బాబుకు మూడో నెల రావటంతో కంచికచర్ల మండలం కీసర గ్రామంలో ఉంటున్న పెద్దమ్మ రేణుక ఇంట్లో ఒకరోజు నిద్ర చేయాలనుకున్నారు. శు క్రవారం ఉదయం కానూరు నుంచి తల్లి మరియమ్మ, అద్విక్‌తో కలిసి చైతన్య ఆర్టీసీ బస్సులో బయల్దేరింది. బస్సు కీసర శివారుకు చేరుకోగానే మరియమ్మ తన అక్క రేణుకకు ఫోన్ చేసి.. చైతన్యతో పాటు బాబును తీసుకెళ్లడానికి ఏదైనా బండి పంపమని అడిగింది. తన ఇంటి సమీపంలో ఉన్న శ్రీరామ్ అనే యువకుడికి బైక్ ఇచ్చి వారిని తీసుకురమ్మని రేణుక తెలిపింది. టోల్‌గేట్ వద్ద బస్సు దిగాక చైతన్య, బాబును తీసుకుని మోటార్ సైకిల్ ఎక్కింది. మోటారు సైకిల్ పెండ్యాల రూట్‌లోకి వెళ్లే క్రమంలో వెనుక నుంచి వచ్చిన లారీ వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బలమైన గాయాలు కావడంతో మూడు నెలల అద్విక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తల్లి చైతన్యకు బలమైన గాయాలు కాగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. శ్రీరామ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విగతజీవులుగా మారిన చైతన్య, అద్విక్‌లను చూసి తల్లి మరియమ్మ, ఇతర బంధువులు గుండెలవిసేలా రోదించారు. కంచికచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఆక్రమణలు తొలగించండి మహాప్రభో** కీసర టోల్‌గేట్ వద్ద రెండువైపులా హోటళ్లు, కూల్‌డ్రింక్ షాపులు, బడ్డీకొట్లు, ఇతర తినుబండారాల దుకాణాలు ఎక్కువగా ఉన్నాయి. చిరు వ్యాపారులు రెండువైపులా రోడ్డు మార్జిన్లు ఆక్రమించారు. పగలు రాత్రి తేడా లేకుండా లారీలు, కార్లు, ఇతర వాహనాలను దుకాణాల ముందు ఆపుతున్నారు. అక్కడ రోడ్డు కూడా కొద్దిగా వంపు ఉండటం వల్ల వాహనాలు సరిగ్గా కనిపించట్లేదు. దీనివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఒకటికి రెండుసార్లు ఆక్రమణలు తొలగించారు. అయినప్పటికీ షరామామూలే అన్నట్టుగా పరిస్థితి మారింది. దుకాణాలకు పక్కనే ఉన్న టోల్‌గేట్ యాజమాన్యం, ఎన్‌హెచ్ అధికారులు కూడా పెద్దగా పట్టించుకోవట్లేదు.

# పైసలిస్తేనే పని

ప్రజాసేవే పరమావధిగా పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగుల్లో కొంతమంది లంచావతారులుగా మారుతున్నారు. ప్రభుత్వం నుంచి ప్రతినెలా వేలకు వేలు జీతాలు తీసుకుంటున్నా, ఇంకా డబ్బుల సంపాదనకు అడ్డదారులు తొక్కుతున్నారు. కిందిస్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికారుల వరకూ కాసులు ఇవ్వనిదే కనికరించడంలేదు. ప్రతి పనికీ లంచం డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారు అడిగినంత ఇవ్వకపోతే ఆ ఫైల్ ముందుకు కదలదనే అపవాదు ఉంది. ప్రధానంగా రెవెన్యూ, మునిసిపల్, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్లు, పోలీస్ శాఖల్లో అవినీతి జాఢ్యం ఎక్కువగా ఉంది. జలగల్ల మాదిరిగా ప్రజలను పట్టి పీలుస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకుంటున్నా వారి తీరులో మాత్రం మార్పురావడం లేదు. జిల్లాలో ఇలాంటి అనివీతి అధికారుల జాబితా ఏటా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో చాలా ప్రభుత్వ శాఖల్లో కొంతమంది అధికారులు, సిబ్బందికి చేయి తడపనిదే వారు పనులు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. చిన్న పనులకు కూడా వారు కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటూ, చివరకు లంచం డిమాండ్ చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కొంతమంది రెవెన్యూ సిబ్బంది పట్టాదారు పాసు పుస్తకాలు, టైటిల్ డీడ్, భూసర్వే, ఆన్‌లైన్‌లో భూమి వివరాల నమోదు, వివిధ ధ్రువపత్రాల జారీ, ఇసుక రవాణా తదితర వ్యవహారాల్లో ఎక్కువగా అక్రమార్జనకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ శాఖ సిబ్బందికి చేయి తడిపితేనే పనులు చేసే పరిస్థితి ఉంటుందని ప్రతి మండలంలోనూ వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల విషయంలో కూడా కొందరు అధికారులు, సిబ్బంది వాటాలు అడుగుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల గురించి చెప్పనవసరం లేదు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి ప్లాన్ అప్రూవల్, అసెస్‌మెంట్ తదితర పనులకు సంబంధించి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మునిసిపల్ కమిషనర్లే నేరుగా లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఘటనలు జిల్లాలో వెలుగుచూశాయి. ఉమ్మడి జిల్లా పాలకొండ నగర పంచాయతీలో ఏకంగా నలుగురు కమిషనర్లు లంచం తీసుకుంటూ గతంలో ఏసీబీకి పట్టుబడ్డారు.

**లంచం అడిగితే ఇలా చేయండి..** లంచం ఇవ్వడం.. తీసుకోవడం రెండూ తప్పే. అవినీతి నిర్మూలనకు ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉంది. ఎవరైనా ప్రభుత్వ అధికారి, సిబ్బంది లంచం అడిగితే ఏసీబీకి ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదు చేసిన వారిపేర్లు ఏసీబీ అధికారులు గోప్యంగా ఉంచుతారు. ప్రస్తుతం ప్రతిఒక్కరి వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. ఎక్కడైనా అవినీతి బాగోతాలు జరిగితే వీడియోలు, ఫొటోలు తీయాలి. వెంటేనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. పనికిరాని పనులకు సోషల్ మీడియాను వినియోగించుకునేవారు, ఇటువంటి సామాజిక రుగ్మతల విషయంలో ఉపయోగించుకుంటే సమాజానికి సైతం మేలు చేసినవారవుతారు.

# దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్': నారా లోకేశ్

రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న 'నైపుణ్యం పోర్టల్'ను దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా ఈ పోర్టల్ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ నెలలో ఈ పోర్టల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని లోకేశ్ సూచించారు. ఈ సందఠరేగా అధికారులు పోర్టల్ పనితీరు, దాని లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి పోర్టల్ డెమోను పరిశీలించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి సమగ్రమైన పోర్టల్ లేదని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో 'నైపుణ్యం పోర్టల్'ను అనుసంధానించాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఈ పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలు, న్యాక్, సీడాప్‌లను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీని ద్వారా ఏటా సుమారు 50 వేల మంది యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలు కలుగుతుందని వివరించారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఇదే సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మరో ముఖ్యమైన నిర?యం తీసుకున్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ వంటి సైన్స్ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేశారు. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి, వారి చదువుకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

## ఏపీలో ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

ఉపముఖ్యమంత్రిరాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీ నుంచి నాలుగు దశల్లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. శుక్రవారం విజయవాడ సమీపంలోని కానూరు సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను పెంచి, చివరి వ్యక్తి వరకు ప్రయోజనాలు అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 1 కోటి 45 లక్షల కుటుంబాలకు ఈ స్మార్ట్ కార్డులను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్డుల పంపిణీ ప్రక్రియను ఆయా రేషన్ దుకాణాల వద్ద గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సహకారంతో పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని అన్నారు. **స్మార్ట్ కార్డు ప్రత్యేకతలు ఇవే** ఈ కొత్త స్మార్ట్ కార్డులు కేవలం గుర్తింపు పత్రాలుగా కాకుండా, అనేక భద్రతా ఫీచర్లతో వస్తున్నాయని నాదెండ్ల మనోహర్ వివరించారు. ప్రతి కార్డుపై ప్రభుత్వ అధికారిక చిహ్నంతో పాటు, కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా ఉంటాయి. మోసాలకు తావులేకుండా భద్రత కోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే, వినియోగదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా తెలియజేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబర్ 1967ను కూడా కార్డుపై ముద్రించారు. ఈ సాంకేతికత వినియోగం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే ఇంత భారీ స్థాయిలో టెక్నాలజీతో కూడిన కార్డులు పంపిణీ చేయడం బహుశా ఇదే తొలిసారి కావచ్చని ఆయన అభిప్రాయపడ్డార్డు. **నిరంతర ప్రక్రియగా కొత్త కార్డుల జారీ** ఈ కార్యక్రమంతో పాటు, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కూడా నిరంతరం కొనసాగుతుందని మంత్రి నాదెండ్ల హామీ ఇచ్చారు. ఇప్పటికే 6,71,000 కొత్త కార్డులను మంజూరు చేశామని, 16,67,032 దరఖాస్తులకు ఆమోదం తెలిపామని అన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. వలస వెళ్లిన వారు తమకు కేటాయించిన రేషన్ షాపు వద్దనే కొత్త స్మార్ట్ కార్డు తీసుకోవాలని, అయితే రేషన్ సరుకులను రాష్ట్రంలో ఎక్కడైనా తీసుకునే పోర్టబిలిటీ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక యాప్, డాష్‌బోర్డును కూడా అందుబాటులోకి తెచ్చినట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ ఎక్స్-అఫీషియో కార్యదర్శి సౌరవ్ గౌర్ కూడా పాల్గొన్నారు.

# నేడు సీఎం చంద్రబాబు రాక

కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తొలి సారిగా కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజక వర్గంలో సీఎం చంద్రబాబు శనివారం రోజంతా పర్యటించనుండడంతో అటు ప్రజాప్రతినిధులే కాదు, జిల్లాఅధికార యంత్రాంగం సైతం ఉరు కులు పరుగులు పెడుతున్నారు. స్వర? ఆంధ్ర-స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటా రు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉండ విల్లిలోని సీఎం చంద్రబాబు స్వగృహం నుంచి శనివారం ఉదయం 10.10 గంటలకు హెలీ కాప్టర్‌లో బయలుదేరతారు. 11.00 గంటలకు పెద్దాపురం రోడ్లో ఏర్పాటుచేసిన హెలీపాడ్‌లో దిగుతారు. 4.40 గంటలకు పర్యటన ముగించు కుని హెలీకాప్టర్‌లో అమరావతికి బయలుదేర తారు. ఈమేరకు 1,045 మందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. వీరిలో అడిష నల్ ఎస్పీలు ఐదుగురు, డీఎస్పీలు 14 మంది, సీఐలు 51 మంది, ఎస్ఐలు 91 మంది, ఏఎస్ ఐలు, హెచ్‌సీలు 183 మంది, పోలీసులు 467 మంది, మహిళా పోలీసులు 69 మంది, హోం గార్డులు 165 మందితో బందోబస్తు నిర్వహించ నున్నట్టు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. సామర్లకోట పూరా? కల్యాణ మండ పంలో శుక్రవారం మధ్యాహ్నం బందోబస్తు సిబ్బందికి తగు ఆదేశాలిచ్చారు. ఆయా వేదికల వద్ద నిఘా విస్తృతం చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా భద్రతను మరింత కట్టుదిట్టం చే శారు. పాస్‌లు ఉన్న వారినే లోనికి అనుమతిం చనున్నారు. ఆయా సంస్థలకు చెందిన పాత్రికే యులు ఒక్కొక్కరిని మాత్రమే అనుమతించేలా చర్యలు తీసుకున్నారు. ఇక విస్తృత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా పోలీసు అధికారులు పలు వాహనాలను దారి మళ్లిస్తూ ట్రాఫిక్ చర్యలు చేపట్టారు.

# " కార్యాలయానికే పరిమితమైన ఏవో "

రైతులకు వ్యవసాయంలో సలహాలు, సూచనలు ఇచ్చేందుకు తగిన కార్యక్రమాలు, భహిరంగ రైతు సభలు చేపట్టకుండా, మండల వ్యవసాయాధికారిని సుచరిత కార్యాలయానికే పరిమితమవుతున్నారని, పంటల సంరక్షణ కొరకు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు పరేషాన్ లో ఉన్నట్లు సమాచారం. నిన్న మొన్నటిదాకా ఏకదాటిగా కురిసిన అధిక వర్షానికి పంట పొలాలు అధికంగా దెబ్బతినడంతో ప్రస్తుతం రైతులు పంటల సంరక్షణ కొరకు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. గత ఏడాదిలో సమయానికి వర్షాలు రాక రైతన్నలు తీవ్ర ఇబ్బందులను ఎదురుకున్న విషయం అందరికి తెలిసిందే. అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మొదటి నుండి సమయానికి వర్షాలు కురవడంతో రైతులు తమ పంటపొలాలను చూసి ఆనందంతో ఉప్పొంగిపోయారు. కానీ ప్రస్తుతం ప్రత్తి పంట మంచి కాయ దశకు వచ్చేసరికి, రెండు రోజుల క్రితం వరకు మండలంలో వివిధ గ్రామాలలో వరుసగా 10 రోజులు ఏకదాటిగా అధిక వర్షం కురవడంతో పంట పొలాలకు నష్టం చేకూరింది. అధిక పెట్టుబడులతో చేతికొచ్చిన ప్రత్తి పంటలకు అపారనష్టం కలగడంతో మండలంలోని రైతన్నలు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఈ సమయంలో మండలంలోని వివిధ గ్రామాల రైతన్నలకు వ్యవసాయ సలహాలు, పంటల రక్షణ సూచనలు ఇచ్చే అధికారులు కరువైయారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ పంటల నిర్వహణ, మట్టి నిర్ధారణలు, ఎరువులు, విత్తనాల ఎంపిక మరియు తెగుళ్ళ నివారణ వంటి వివిధ విషయాలపై ఎప్పటికప్పుడు సంభంధిత వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామంలో అందుబాటులో ఉండి వ్యవసాయ సలహాలను, సూచనలను రైతులకు అందజేయాలని ఆదేశాలు జారీ చేసారు. కానీ ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా పెద్దకడుబూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారిని సుచరిత కేవలం వారి కార్యాలయానికే పరిమితమయ్యారని, రైతులకు సరైన సలహాలు, సూచనలు ఇవ్వడం లేదని గ్రామాలలో రైతన్నలు చర్చించుకోవడం విశేషం. రైతు సేవా కేంద్రాల్లో కూడా సమయానికి ఎరువులు అందుబాటులో ఉండడం లేదని రైతుల నోటి మాటలు భలంగా వినిపిస్తున్నాయి. కరువు పరిస్థితులు నెలకొన్న సమయంలో, వ్యవసాయ అధికారులు రైతులను సమర్థవంతంగా ఆదుకోవడంలో విఫలమవుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పంటల సాగు, చీడపీడల నివారణపై అధికారులు సూచనలు ఇవ్వడం పూర్తిగా మానేశారని, రైతుల దగ్గరి నుండి వినిపిస్తున్న మాట. అధికారుల నుంచి సరైన సలహాలు అందకపోవడంతో, వర్షాలు కరుస్తున్న సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతన్నలు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని, అధిక దిగుబడినిచ్చే రకాలను పరిచయం చేయడంలో కూడా అధికారులు వెనకడుగు వేస్తున్నారని విమర్శలు వినిపించాయి. గ్రామాలలో అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, పొలాలను సందర్శించి సరైన సమయంలో సలహాలు ఇవ్వడం, రైతులకు అవగాహన కల్పించడం ద్వారా పంటలను కాపాడుకోవడానికి ఆస్కారం ఉంటుందని కొందరు రైతులు చర్చించుకున్నారు. గతంలో మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన వరప్రసాద్ ఎప్పటికప్పుడు రైతులతో మమేకమై ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను గైడ్ చేసేవారాని మరికొందరు రైతులు ఆయనను గుర్తుచేసుకున్నారు... పెద్దకడబూరు మండలం పై వ్యవసాయ ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉండాలని రైతులు కోరుతున్నారు...

# విజయవాడలో ఆగస్టు 30న సంచార జాతుల విముక్తి దినోత్సవం





### – కర్నూలు జిల్లాలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: విజయవాడలో ఆగస్టు 30న జరగనున్న సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది. ఈ ప్రచారంలో భాగంగా కర్నూలు జిల్లాలోని పాణ్యం నియోజకవర్గం కల్లూరు, శ్రీనివాస నగర్‌లోని బుడగ జంగాల సంఘం నాయకులను ఓబీసీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చామకూర వీరప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు, కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ ఉల్చాలా లక్ష్మణ్ నాయుడు కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బుడగ జంగాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్, జిల్లా నాయకులు కాశన్న, రమేష్, దస్తగిరి సంఘాల పెద్దలు తమ ప్రధాన డిమాండ్‌ను బీజేపీ నాయకుల ముందుంచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమకు కుల ధ ృవీకరణ పత్రాలు (క్యాస్ట్ సర్టిఫికెట్లు) ఇవ్వడం లేదని, గత పది సంవత్సరాలుగా ఈ సమస్యపై పోరాటం చేస్తున్నా, గత ప్రభుత్వం తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుల ధ ృవీకరణ పత్రాలు లేకపోవడం వల్ల తమ పిల్లలు మంచిగా చదువుకున్నా, ప్రయోజకులు కాలేకపోతున్నారని వాపోయారు. అనంతరం, సంచార జాతుల విముక్తి పోస్టర్‌ను బుడగ జంగాల సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. విజయవాడలో జరగనున్న ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి, విజయవంతం చేస్తామని సంఘం పెద్దలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, సంచార జాతుల సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**ముఖ్య పాయింట్లు:** కార్యక్రమం: సంచార జాతుల విముక్తి దినోత్సవం. తేదీ: ఆగస్టు 30. వేదిక: విజయవాడ. నిర్వహణ: ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఓబీసీ మోర్చా. సమస్య: బుడగ జంగాల వర్గానికి కుల ధ ృవీకరణ పత్రాలు జారీ చేయకపోవడం. నినాదం: జై బీజేపీ, జై ఓబీసీ.

# సేవ సుప్రీం ఏజెన్సీ పైన విజిలెన్స్ అధికారులతో విచారణ చేయాలి.

### ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్



**ప్రొద్దుటూరు ఆగష్టు 22 పల్లె వెలుగు** సేవా సుప్రీం ఏజెన్సీ పైన విజిలెన్స్ అధికారులతో ఎంక్వయిరీ చేపిస్తే అవినీతి అక్రమాలు ఎలుగులోకి వస్తాయి!! సేవా సుప్రీం ఏజెన్సీ వారు చేస్తున్నటువంటి మోసాని వివరించి ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వస్తున్నాం!! అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్లో సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తున్నటువంటి సేవా సుప్రీమ్ ఏజెన్సీ పై విజిలెన్స్ అధికారులతో ప్రభుత్వం ఎంక్వైరీ చేయించాలి!!రాష్ట్రవ్యాప్తంగా సేవా సుప్రీమ్ ఏజెన్సీ కింద సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నటువంటి మొత్తం వర్కర్ల సంఖ్య!!960 మంది అంబేద్కర్ గురుకుల లో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డులు వర్కర్స్ సంఖ్య!!కార్మికుల శ్రమదోపిడిని సేవా సుప్రీం ఏజెన్సీ వారు దోసుకుంటున్నటువంటి అమౌంట్!! ఒక్కొక్క వ్యక్తి పైన నాలుగు వేల రూపాయలు సేవా సుప్రీమ్ ఏజెన్సీ అకౌంట్ కు మళ్లిస్తున్నారు !! ఒక్క జిల్లాకుఒక్క నెలకు 38 లక్షల 48 వేల రూపాయలు కార్మికుల శ్రమదోపిడిని ఏజెన్సీ అకౌంట్ కు మళ్లించుకోవడం జరుగుతున్నది!! ఒక్క సంవత్సరానికినాలుగు కోట్ల 60 లక్షల 80 వేల రూపాయలు ఏజెన్సీ వారు చేస్తున్న అవినీతి అక్రమ సొమ్ము కార్మికుల కడుపులు కొట్టి సేవా సుప్రీం వారు సొమ్ము చేసుకున్నారు!! ప్రభుత్వాన్ని అధికారులను వర్కర్స్ ను మోసం చేసి కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడడంజరుగుతున్నది!! పై తెలిపినట్టు కాదు సంవత్సరానికి నాలుగు కోట్ల 80లక్షల రూపాయలు అంటే అప్పటికి ఆరు సంవత్సరాలకు ఎన్ని కోట్ల రూపాయలను శ్రమదోపిడి చేశారో ఆలోచన చేయమని ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తున్నాము!! ఇదే కాకుండా 2019 సంవత్సరమున ప్రభుత్వంతో టెండర్ దక్కించుకున్నసేవా సుప్రీం ఏజెన్సీ కింద సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నటువంటి ఒక్కొక్క వర్కర్ కు జీతం 7వేల రూపాయలు చొప్పున 2019 నుండి 2024 సంవత్సరం వరకు ఇచ్చారు!!ఆ తర్వాత 2025 సంవత్సరమున 9000 రూపాయలకు పెంచారు!!వర్కర్లను నియమిస్తున్నందుకు కాను ప్రభుత్వము ఒక్కొక్క వర్కర్ పైన నాలుగు పర్సెంట్ సేవా సుప్రీం ఏజెన్సీ వారికి చెల్లిస్తున్నది!! అంటే ఇప్పటివరకు సేవా సుప్రీం ఏజెన్సీ అకౌంట్ కు కోట్లాది రూపాయలు మళ్లించుకుని కార్మికుల శ్రమ దోపిడిని చేస్తూ ఇంకెన్ని కోట్లు దోసుకున్నదో ప్రభుత్వ అధికారులు ఆలోచన చేయమనితెలియ చేస్తున్నాం!!వర్కర్లు ఉద్యోగం లోకి చేరినప్పుడు వారికి ఉద్యోగ భద్రత కొరకై జాయినింగ్ ధ్రువీకరణ పత్రాలు ఇంతవరకు ఇవ్వలేదు!!ఈ ఎస్ ఐ పి ఎఫ్ సక్రమంగా కట్టలేదు!!ఏ సంస్థలో కూడా పనిచేస్తున్నటువంటి కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల కైనా ఒక్క నెలలో నాలుగు సెలవు దినాలు ఉంటాయిఅవి అవి కూడా పాటించలేదు!! పై తెలిపిన వివరాల పైన ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ప్రజాప్రతినిధులు అందరూ కూడా స్పందించి సేవా సుప్రీం పైన సమగ్రమైన విచారణ జరిపి!!కార్మికులకు అన్యాయం చేసినటువంటి జీతభత్యాలు అన్నిటిని కూడా తిరిగి సెక్యూరిటీ గార్డులకు పని చేసినటువంటి వర్కర్స్ కు ఇప్పించే విధంగా క ృషి చేస్తారని తెలియజేసుకుంటున్నాము!!త్వరలోనే ప్రజాప్రతినిధులకు అర్జీ లు ఇవ్వడం జరుగుతుంది!! అదేవిధంగా సోషల్ వెలేఫేర్ మినిస్టర్ గారికి. సోషల్ వెలేఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది!!

# వీధి కుక్కల సంఖ్యను నియంత్రించడంలో విఫలమైన

## నంద్యాల మున్సిపాలిటీ మరియు నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ . ఎస్ డి పి ఐ.




### చిన్నపిల్లల వృద్ధుల ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసిన నంద్యాల మున్సిపాలిటీ,స్థానిక ప్రతినిధి. ఎ బి సి ( అనిమల్ బర్త్ కంట్రోల్ ) ప్రోగ్రాం అమలు చేయకుండా ప్రజల ప్రాణాలను వీధి కుక్కలకు వదిలేసిన నంద్యాల మున్సిపాలిటీ.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని నంద్యాల మున్సిపాలిటీ ఆవరణలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ ఇండియా(ఎస్ డి పి ఐ) నంద్యాల అసెంబ్లీ ఆధ్వర్యంలో వీధి కుక్కల సంఖ్యను నియంత్రించడంలో విఫలమైన నంద్యాల మున్సిపల్ అధికారులు స్థానిక ప్రతినిధులు అని తెలుపుతూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ ఇండియా(ఎస్ డి పి ఐ) నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నంద్యాలలో కుక్కల సమస్య విపరీతంగా పెరిగిపోయిందని పట్టణంలోని ఏ వార్డులో చూసినా ఏ సందులో చూసినా విపరీతంగా కుక్కలు తిరుగుతూ ముఖ్యంగా చిన్నపిల్లలను,వ ృద్ధులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నాయని, గతంలో ఎంతో మంది పిల్లలు వీధి కుక్కల బారినపడి రేబిస్ తో చనిపోవడం జరిగిందని తెలిపారు . ముఖ్యంగా ఎం బి సి ( అనిమల్ బర్త్ కంట్రోల్) ప్రోగ్రామ్ను చేయడంలో నంద్యాల మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైందని అన్నారు . అదేవిధంగా కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేయడంలో కూడా విఫలమైందని తెలిపారు . ఇప్పటికైనా స్థానిక మంత్రి ఎన్ఎండి ఫరూక్ చొరవ తిసుకొని ఎం బి సి ప్రోగ్రాము నిర్వహించి కుక్కల సంఖ్యను పెరగకుండా ఆపి నంద్యాల పట్టణ ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు వి హనీఫ్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీలో వెంటనే కుక్కల జనాభాలను నియంత్రించే ప్రోగ్రామ్ గురించి చర్చించి ఆగిపోయిన పనులను వెంటనే మొదలుపెట్టి నంద్యాల పట్టణ ప్రజల కుక్కల బారిన పడకుండా చూడాలని నంద్యాల మున్సిపల్ కమిషనర్ కి మరియు స్థానిక ఎమ్మెల్యే కి డిమాండ్ చేశారు. నంద్యాల అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాజీద్ ఖాన్ మాట్లాడుతూ కుక్కకాటుకు గురై చిన్నపిల్లలు మరియు వ ృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని రాత్రిపూట కుక్కల గుంపులు ఒంటరిగా వచ్చే ప్రజలపై దాడులు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా విచారకరమని, ఈ కుక్కల జనాభాను పెరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలపై మరి స్థానిక మున్సిపాలిటీ పై ఉందని, కానీ అధికారులు నిద్రపోతున్నారని మరియు ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసి చోద్యం చూస్తున్నారని వాపోయారు. నంద్యాల పట్టణ ప్రజలు మీకు అధికారం కట్టబెట్టింది కుర్చీలపై కూర్చొని ఓపెనింగ్ ప్రోగ్రాములు,స్పీడ్ బ్రేకర్ల ప్రోగ్రాములు చేయడానికి కాదని నంద్యాల పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వాటిని పరిష్కరించే బాధ్యత మీపై ఉందని తెలుపుతూ వీధి కుక్కల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ కలాం, జిల్లా నాయకులు సుల్తాన్,కరిముల్లా, రిజ్వాన్, అష్రఫ్ హుస్సేన్, ఉమర్,వాహిద్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివారం నెరవాటి పాలి క్లినిక్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

### -నెరవాటి పాలి క్లినిక్, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణ

### -నెరవాటి పాలి క్లినిక్ గాంధీ చౌక్



**నంద్యాల . ఆగస్ట్ 22 . (పల్లె వెలుగు ):**నంద్యాల గాంధీ చౌక్ సమీపంలో ఉన్న నెరవాటి పాలి క్లినిక్, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ,ఆదివారం నెరవాటి పాలి క్లినిక్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?,పాలి క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ వినోద్, డాక్టర్ సుమన్,రమేష్, హరినాథ్ , నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్ శిబిరం వివరాలు శుక్రవారం ప్రకటించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ వ్యాధులు మరియు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ఫాతిమా, ఎముకలు, కీళ్ల నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్,చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ పబ్బతి దివ్య తేజ, దంత వైద్యులు డాక్టర్ పద్మ ప్రియాంక, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నటరాజ్ వైద్య సేవలు అందిస్తారు. ఎముకల సాంద్రత, పటుత్వాన్ని సూచించే బి.ఎం.డి. పరీక్ష అవసరమైన వారికి ఉచితంగా నిర్వహిస్తారు. అవసరమైన ఇతర పరీక్షలు కూడా నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నంద్యాల పట్టణం పరిసర ప్రాంతాల ప్రజలను కోరారు.ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలు విడుదల చేస్తున్న డాక్టర్ రవి క ృష?, డాక్టర్ వినోద్, డాక్టర్ సుమన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ పాల్గొన్నారు.

## విశ్వ సాహితీ కళావేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నంద్యాల రచయిత



**నంద్యాల . ఆగస్ట్ 22 . (పల్లె వెలుగు ):**ఒక ఆశయంతో సాహిత్యాభిలాషతో నిరంతరం సాహిత్య సాంస్కృతిక సమాజ సేవా కార్యక్రమాలు చేయాలనే తలంపుతో ప్రారంభించిన విశ్వసాహితీ కళా వేదికలో నంద్యాలకు చెందిన కవి ,రచయిత కొప్పుల ప్రసాదును రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించినట్లు విశ్వసాహితీ కళావేదిక చైర్మన్ కొల్లి రమావతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఒక కొత్త బాధ్యత అప్పగించడం జరిగిందని, సాధ్యమైనంత వరకు తన స్థాయిలో సేవలను అందిస్తానని, తెలుగు భాషకు, సాహిత్యానికి తన వంతు క ృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం రచయిత కొప్పుల ప్రసాద్ ను న్యూక్లియస్ కళాశాలల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి , తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డి కవి నరేంద్ర, కళారాధన కార్యదర్శి డాక్టర్ రవి క ృష?, అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్ కవులు కళాకారులు అభినందనలు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు శోకము

### పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి



**దొర్నిపాడు ఆగస్టు 22 పల్లె వెలుగు న్యూస్** మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు రావని కనుక ప్రతి ఒక్కరూఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డబ్ల్యా కొత్తపల్లె పీహెచ్సీ వైద్యాధికారి ఉసేని సూచించారు. దొర్నిపాడు మండలంలోని చాకరాజువేముల గ్రామంలో శుక్రవారం ఇంటింటా ఫీవర్ సర్వే, ఫ్రైడే–డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లవద్ద , పరిసరపాత్రల్లో, ట్యాబుల్లో నీటి నిల్వలను తొలగించాలన్నారు. వీటిని దోమలు ఆవాసాలుగా మార్చుకోని వివిధ వ్యాధులు సంక్రమించేలా చేస్తాయన్నారు. సీజనల్ ప్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ బాబయ్య, ఎంఎలెచ్పీ షకిలా, ఎఎన్ఎం మహాలక్ష్మి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## గణేష్ చవితి సందర్భంగా పోలీసుల కీలక ప్రకటన





**పాణ్యం, ఆగస్టు 22, పల్లె వెలుగు:** వినాయక చవితి నేపథ్యంలో భక్తులకు పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి పలు సూచనలు చేశారు.గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పర్మిషన్ తప్పనిసరి అని వారు చెప్పారు.అలాగే విద్యుత్,పంచాయితీ, అగ్నిమాపక శాఖల అనుమతులు సైతం తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు.విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి ఇవ్వబోమని చెప్పారు.వినాయక మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలు పెట్టె ప్రతి గ్రామస్థులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని.శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా నిమర్జన సమయంలో పోలీస్ సిబ్బందికి సహకరించి పండుగ సంబరాలు జరుపుకోవాలని వారు కోరారు.

# కంటి పట్ల జాగ్రత్తలు అవసరం

## వైద్య నిపుణులు వేణుగోపాల్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 22:** విద్యార్థిని విద్యార్థులు కంటి పట్ల జాగ్రత్త వహించాలని నంద్యాల కంటి వైద్య నిపుణులు వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు అందత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు వేణుగోపాల్ మాట్లాడుతూ రోజు మనం తింటున్న ఆహారంలో పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటే కంటిచూపు మెరుగుపడుతుందని అన్నారు. సమాజంలో నేడు విద్యార్థిని విద్యార్థులు కంప్యూటర్,మొబైల్లను గంటల తరబడి చూస్తూ ఉన్నారని అన్నారు దీనివల్ల కంటి సమస్యలు ఏర్పడి ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని అన్నారు. ఒత్తిడి పోషక ఆహారం లోపం ఎలక్ట్రిక్ గాడ్జెట్స్ కారణంగా దిష్టి సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ప్రపంచం డిజిటల్ స్కీం తో నిండిపోయింది అని అన్నారు టెలివిజన్ కంప్యూటర్, స్మార్ట్ ఫోన్లు, టాబ్లెట్లు ఇలా ప్రతి ఇంట్లో దర్శనమిస్తున్నాయని అన్నారు. ఎక్కువ సమయం డిజిటల్ స్క్రీన్ చూస్తే కంటి చూపులు దెబ్బతిస్తుంది అని అన్నారు. ముఖ్యంగా పిల్లలలో ఒత్తిడికి కారణం అవుతుందని అన్నారు. శరీర ఉషో?గ్రత ఇతర జీవ సంబంధమైన విధులను నియంత్రించడానికి మన కణాలు అవయవాలు కణజాలాలకు నీరు అవసరమని అన్నారు. కన్నీళ్ళ ఆకారంలో ఉండే నీరు మన కళ్ళను తేమగా ఉంచడంలో కూడా సహాయపడుతుందని అన్నారు. వాతావరణంలో దుమ్ము, మలినాలు, ఇతర కారణాలు మన కళ్ళకు చేరడం సహజమని అన్నారు. కళ్ళలో నీరు లేకపోతే కళ్ళు పొడిబారడం, ఎర్రబడటం,వాపు వంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. నిద్ర సరిగా లేకపోతే కళ్ళు పొడి బారడం,ఎర్రటికల్లు,నల్లటి వలయాలు ఏర్పడటంతో పాటు కాంతి సున్ని తత్వం వంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు. నిద్రలేమి శరీర హార్మోన్లు మార్పులకు కారణం అవుతుందని అన్నారు. ఈ మార్పులు బలహీనమై ద ృష్టిని తీవ్రతరం చేస్తాయని శారీరక శ్రమ లేకపోయినా కంటిచూపు బలహీనపడుతుందని అన్నారు. కంటి చూపు బాగా ఉండాలంటే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని, విటమిన్లు జింకు, సెలీనియం,వంటి పోషకాలను అందించే ఆహారాన్ని తినాలని విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ వేణుగోపాల్ సూచించారు. డిజిటల్ స్క్రీన్ వాడకాన్ని తగ్గించాలని కంటి వ్యాయామలు చేయడం సరైన వెలుతురులో పనిచేయడం తరచూ కంటి వైద్యుని సంప్రదించి క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. క్యారెట్లు, ఆకుపచ్చని



కూరగాయలు,చేపలు, గుడ్లు,వంటి విలువైన ఆహారాలు తీసుకుంటే కంటిచూపు మెరుగ్గా ఉంటుందని అన్నారు. తర్వాత పాఠశాల ని విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి పలువురికి కంటి లోపాలు ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థులకు అవసరమైన కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని కంటి వైద్య నిపుణులు వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ రఫీ తో పాటు ఎమ్ ఎల్ హెచ్ ఓ బాల సుబ్బమ్మ ఆశా వర్కర్లు లక్ష్మీ, అరుణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి




## -వంశీధర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైబర్ క్రైమ్

**నంద్యాల. ఆగస్ట్ 22 .పల్లె వెలుగు** :రామకృష్ణ డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ సైబర్ క్రైమ్ పై కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంది. నిర్లక్ష్యంగా పనులు చేసే విద్యార్థులకు ఇది హెచ్చరికలా ఉంది. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామక ృషా?రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వంశీధర్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి. అప్రమత్తంగా ఉండాలి. చేతిలో ఫోన్లు ఉన్నాయి కదా అని అనవసరమైన యాప్ లు డౌన్లోడ్ చేసుకోకూడదు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగిస్తూ వంశీధర్ తమ ప్రసంగంలో

**సైబర్ నేరం అంటే ఏమిటి? వివరిస్తూ** సైబర్ సెక్యూరిటీ అనేది కంప్యూటర్లు, నెట్వర్కులు, మొబైల్ పరికరాలు, డేటా మరియు సమాచారాన్ని హ్యాకర్లు, వైరస్‌లు, మాల్వేర్, ఫిషింగ్ వంటి సైబర్ దాడుల నుండి రక్షించే విధానం గురించి వివరించారు. అంతేకాకుండా

**సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యత వివరిస్తూ** వ్యక్తిగత సమాచారం రక్షణ %--% బ్యాంకు ఖాతాలు, పాస్‌వర్డులు, ఆధార్, ఫోన్ నంబర్లు వంటి డేటాను సురక్షితంగా ఉంచుతుంది. ఆన్‌లైన్ లావాదేవీల భద్రత %--% ఉపి ఐ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డు లావాదేవీలను కాపాడుతుంది. సామాజిక మాధ్యమ భద్రత %--% ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా అకౌంట్‌లను రక్షిస్తుంది. ఇంకా వంశీధర్ రెడ్డి విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ చిట్కాల ను వివరిస్తూ బలమైన పాస్‌వర్డ్ వాడాలి (అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక గుర్తులు కలిపి వాడాలి. తెలియని లింకులు క్లిక్ చేయకూడదు. యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ వాడాలి. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోవడాన్ని తగ్గించాలి. విద్యార్థులు దయచేసి లోన్ యాప్ ల జోలికి వెళ్లొద్దండి. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే సైబర్ క్రైమ్ ప్రతి పట్టణాలలో ప్రతి జిల్లాలలో ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ లో ఉన్నాయి .అక్కడ కంప్లైంట్ చేయాలి లేదా పోలీస్ స్టేషన్లో అయినా సరే కంప్లైంట్ చేయాలి. మేము మోసపోయాము అని బాధపడుతూ ఉండదండి వెంటనే మా ద ృష్టికి తీసుకొని వస్తే మీకు సకాలంలో సహాయం చేయడానికి ఉపయోగపడతాము అని సైబర్ క్రైమ్ పట్ల సైబర్ సెక్యూరిటీ విభాగం సిబ్బంది అనేకమైన విషయాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన ద్వారా విద్యార్థులకు




చాలా వివరంగా వివరించి చెప్పారు. శ్రీరామక ృష? విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామక ృష? రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ సైబర్ నేరాల గురించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయకాంత్, డాక్టర్ లలితా సరస్వతి, మురళీధర్, కమల్ ఖాన్, ఆంధ్రూస్, నిర్మల జ్యోతి హిమబిందు, మస్తాన్ సత్యనారాయణ రెడ్డి కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రద చేశారు.



# ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ పోరాటంబీ ఎమ్మెల్యేను సస్పెండ్ చేయాలని డిమాండ్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కూటమి ప్రభుత్వం వైఫల్యాలకు నిరసనగా వైఎస్సార్‌సీపీ నగర కార్పొరేటర్లు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, ఎస్సీ యూత్ సభ్యులు కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు.

**పెన్షన్ల రద్దు, రైతుల సమస్యలు** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 4 లక్షల 30 వేల పెన్షన్లు రద్దు చేసిందని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. ముఖ్యంగా వికలాంగుల సర్టిఫికెట్లలో పర్సెంటేజీ తగ్గించాలని వైద్యులకు టార్గెట్లు ఇస్తున్నారని, దీంతో వికలాంగులు పింఛన్ల రద్దుకు వ్యతిరేకంగా రోడ్డెక్కుతున్నారని వారు తెలిపారు. వికలాంగ సర్టిఫికెట్లు పొందినవారిని దొంగలుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. అదే విధంగా, రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏ పంటకూ మద్దతు ధర లేక రైతులు నష్టపోతున్నారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

**డీఎస్సీ, ఉద్యోగుల సమస్యలు**

డీఎస్సీ మెరిట్ లిస్ట్‌ను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నించారు. రహస్యంగా ఎంపికైన వారికి సమాచారం ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా ఉద్యోగుల పీఆర్సీని నియమించలేదని, ఉద్యోగులపై పి4 స్పాన్సర్ల కోసం ఒత్తిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యేల అరాచకాలు, నందమూరి హరిక ృష? కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు** కూటమి ఎమ్మెల్యేలు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు ధ్వజమెత్తారు. చంద్రబాబు ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చినా వారు అరాచకాలకు పాల్పడుతున్నారని, వారిని నియంత్రించడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని ఆరోపించారు. ఈ సందర్భంగా, నందమూరి హరిక ృష? భార్యపై ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. హరిక ృష? భార్యను దూషించడం అంటే ఎన్టీఆర్‌ను దూషించినట్టేనని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేను ఉపేక్షించడం సరికాదని, వెంటనే అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పక్షాన నిలబడి వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని, వారి హక్కులను కాపాడటానికి క ృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు, జిల్లా అనుబంధ సంస్థ అధ్యక్షులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు ఎస్సీ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగవైకల్యం కలిగి పుట్టడం వీరికి శాపం

**వీరి పింఛన్లు తొలగించడం మహాపాపం**

**అనర్హత ముసుగులో అర్హుల పింఛన్లు తొలగింపు**

**నోటికాడి కూడు లాగేసిందంటూ**

**దివ్యాంగులు ఆందోళన**

**అప్పీల్ కోసం ఎంపీడీఓ కార్యాలయానికి**

**వచ్చిన దివ్యాంగులు**

**దొర్నిపాడు ఆగస్టు 22 పల్లె వెలుగు న్యూస్** అమ్మ కడుపులో ఉండగానే భగవంతుడు చూసిన చిన్న చూపుతో అంగవైకల్యం కలిగిపుట్టడం ఒక శాపం అయితే వీరికి భగవంతుడు ఇచ్చిన శాపానికి గుర్తుగా ప్రభుత్వం పింఛన్లు ఇచ్చిఆదుకుంటుంది అయితే ఇటీవల జరిగిన పరిశీలనలో వీళ్ళపింఛన్లు ప్రభుత్వం తొలగించడం పాపమంటున్నారు, ఈ ఫోటోలో కనిపిస్తున్న వారు పుట్టుముగ,చెవుడు, బుద్ధిమాంద్యం కలిగిన వారు ఉన్నారు ,వీరందరికీ వారి వారి వైకల్యాన్నిబట్టి 40 నుంచి 90% 98 శాతంవరకు ధ్రువీకరణ పత్రాలను నిపుణులైన వైద్యుల చే పొందుతున్న వారే ఇలాంటి వారి



పింఛన్లు తొలగించడం అన్యాయం అంటున్నారు ప్రజలు ,పుట్టుకతో శాశ్వత వికలాంగత్వం ఉన్న వారి పింఛన్లు యధావిధిగా కొనసాగించి తాత్కాలిక వైకల్యం కలిగిన వారివితొలగించి ఉంటే బాగుండేదని ప్రజలు అనుకుంటున్నారు, కాళ్లు వంకరగా ఉండి కూర్చోవడానికి ఇబ్బంది పడే నరేంద్ర ,రెండు కాళ్లు విరిగి 90 శాతం ఉన్న లింగన్న 98% కలిగినసుబ్బరాయుడు తోపాటు మరి ఎందరో పింఛన్లు కోల్పోయారు,ఎన్నో ఏళ్లుగా పొందుతున్న వికలాంగుల పింఛన్లు తొలగించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం కునుకు వీడి మా వైకల్యం వైపు ఓసారి చూడాలంటూ దివ్యాంగులు ఆవేదన చెందుతున్నారు. పింఛన్ల రీ వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులపై





కక్షకట్టింది. కేవలం పింఛన్ సొమ్ముపై ఆధారపడి జీవిస్తున్న వారిపై కనికరం లేకుండా వ్యవహరించింది. ఫలితంగా అప్పీలు చేసుకునేందుకు ఎంపీడీఓ కార్యాలయం చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు. మండలంలో 457 పింఛ్లన్లకు గాను ఇప్పటి వరకు 102 పింఛన్లు తొలగించారు. ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి అర్హులైన వారికి పింఛన్లు అందిస్తే బాగుంటుంది

## సివిల్,ఎపిఎస్పీ కానిస్టేబుళ్ళుగా ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 25, 26 తేదిలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ పోలీసు పెరేడ్ గ్రౌండ్లో కానిస్టేబుళ్ళ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, %ాజు% సివిల్, ఎపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురుష, స్త్రీ అభ్యర్థులు ఆగష్టు 25, 26 తేదిలలో కర్నూలు జిల్లా పోలీసు(కొండారెడ్డి బురుజు దగ్గర) కార్యాలయం లో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషన్ తో జతపర్చిన అన్ని ధ ృవ పత్రాల ఒరిజినల్ సర్టిఫికేట్స్, గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన 3 సెట్ల జిరాక్స్ కాపీలను, 4 పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలను తీసుకుని రావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# ఆర్జీఎం కాలేజీలో టెక్నికల్ క్విజ్ పోటీ



**పాణ్యం,ఆగస్టు 22, పల్లె వెలుగు:** మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారంసివిల్ విభాగం ఆధ్వర్యంలో ఏఐసిటిఈ పరాక్ పథకంలో భాగంగా జి ఆర్ ఎస్ ఎస్ సొసైటీ సహకారంతో టెక్నికల్ క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థుల్లో స ృజనాత్మకత,సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు డాక్టర్ యం.సునందన రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. జి. శ్రీనివాసులు సమన్వయం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్,డైరెక్టర్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పదోన్నతులపైపంచాయతీ కార్యదర్శులు రాక



**దొర్నిపాడు ఆగస్టు 22 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడుమండలానికి పదోన్నతులపై నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్-5 నుండి గ్రేడ్-4గా పదోన్నతి పొంది బదిలీపై వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శులు దొర్నిపాడు మండలంలోని గ్రామ పంచాయతీలకువచ్చినట్లు ఎంపీడీఓ సావిత్రి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రహ్మానందరెడ్డి అమ్మిరెడ్డినగరం నుంచి రామచంద్రాపురం, అశోక్ కుమార్ శిరివెళ్ల నుంచి అర్జునాపురం, గోపాల్ రుద్రవరం నుంచి డబ్ల్యూ కొత్తపల్లె, చిన్నహుసేన్ ఉయ్యాలవాడ మండలం పుచ్చకాయలపల్లె నుంచి కొండాపురం, విజయ్ కాంత్ బనగానపల్లె నుంచి గుండుపాపలకు బదిలీపై వస్తున్నట్లు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ఆమె తెలిపారు, మండల కార్యాలయంలో విధులు నిర్వహించిన కుమార్ భాగ్యనగరం జడ్పీ పాఠశాల రికార్డు ప్రెసిడెంట్గా ప్రమోషన్ పై బదిలీనట్లు తెలిపారు, పంచాయతీ కార్యదర్శులరాకతో మండలంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల కొరత తీరుతుందన్నారు.

# డీజే లకు అనుమతి లేదు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 22 :** గణేష్ నిమజ్జనాలు ఊరేగింపులకు సంబంధించి డీజే లకు అనుమతి లేదని ఎస్ఐ జగన్మోహన్ హెచ్చరించారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండలంలోని డిజె సౌండ్ బాక్స్ యజమానులను పోలీస్ స్టేషన్కు రప్పించారు. ఈ మేరకు అందరితో చర్చించి హెచ్చరించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజే లకు సౌండ్ బాక్స్ లకు ఎలాంటి అనుమతులు ఇచ్చేది లేదని, ఎవరైనా పోలీసు హెచ్చరికలను ఉల్లంఘించి డీజే లను సౌండ్ బాక్స్ లను ఏర్పాటు చేస్తే అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ ఆఫీస్ ముందు నిరసన



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 22** ఈ రోజు ఆదోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వేరుశనగ పంట గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని మార్కెట్ యార్డ్ లో మురుగునీటి కాలువలు కొత్తవి నిర్మించాలని, పైకప్పు నిర్మాణాలు చేపట్టి వేరుశనగ రైతుల ను(పంట) కాపాడాలని నిరసన తెలియజేసి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా వేరుశనగ పంట గ్రేడింగ్ విధానం ఆదోనిలో కొనసాగడం దురద ృష్టకరమని దీన్ని రద్దు చేయాలని అనేక దఫాలుగా రైతు సంఘం ఆందోళన చేశామన్నారు అయితే నేటి వరకు రద్దు చేయకపోవడం శోచనీయమన్నారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు మాట్లాడారు ఇప్పటికైనా తక్షణం మార్కెట్ యార్డ్ లో మౌలిక వసతులు కల్పించాలని గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని వర్షాల నుండి వేరుశెనగ (పంట) రైతులను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ కార్యదర్శి సోమవారం నుంచి గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, తిక్కన్న, సీఐటీయూ పట్టణఅధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, రైతు సంఘం నాయకులు హనుమంత్ రెడ్డి, మండల కార్యదర్శి వీరారెడ్డి, రైతు సంఘం నాయకులు ఉచ్చిరప్ప పాల్గొన్నారు.



# రోడ్డుకెక్కిన పెన్షన్ బాధితులు






## వికలాంగుల ధర్నాకు మద్దతు తెలిపిన ఆలూరు ఎమ్మెల్యే భసినే విరుపాక్షి.

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 22** ఈరోజు ఆలూరు మండలం కేంద్రంలో వికలాంగుల పెన్షన్ తొలగింపు పైన అంబేద్కర్ సర్కిల్ నందు వికలాంగుల ధర్నా కు మద్దతూ తెలిపిన ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆలూరు శాసనసభ్యులు బుసినే విరుపాక్షి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేను ఏదో ఒక సమస్య పైన పోరాడుతూనే ఉన్నానని అన్నారు. అర్హులుగా ఉన్న వికలాంగులకు పెన్షన్ లను అనర్హులుగా నోటీసులు ఇవ్వడం చాలా నీచమైన పని అని అన్నారు. సాక్షాత్తు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వికలాంగుల పెన్షన్ తీసివేయండి అని చెప్పడం చాలా దుర్మార్గంఅన్నారు. వికలాంగుల పెన్షన్ నోటీసులు ఇచ్చిన ప్రతి ఒక్కరు కూడా మాకు పెన్షన్ మాళ్ల రాకపోతే మేము ఆత్మహత్య చేసుకుంటామని నాతో చెప్తున్నారు. పెన్షన్ పెంచామని మేము ఏమైనా అడిగినామా అందరిపాటు మాకు కూడా 4000 రూపాయలు చాలు అని చాలా మంది వికలాంగుల మాట్లాడుతున్నారు. నేను పార్టీలకతీతంగా మీ తరపున పోరాడడానికి ఎంత దూరమైనా వస్తానని చెప్పడం జరిగింది. తొలగించిన పెన్షన్ ను ఇవ్వకపోతే నేను పోరాడుతూనే ఉంటానని అన్నారు. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు చంద్రబాబు రాబోయే రోజుల్లో ప్రజలే నీకు బుద్ధి చెప్తారు. వికలాంగుల తరపున నేను నిరాహార దీక్ష చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని అన్నారు. తొలగించిన పెన్షన్ ఇవ్వకపోతే జిల్లా వికలాంగులతో అందరితో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయని ముట్టడిస్తామని తెలియజేశారు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, వైస్ ఎంపీపీ లు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బి.వి.ఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## నంద్యాల పట్టణ కేంద్రంలోని తేజస్విని హొటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు నార్కోటిక్ డ్రగ్స్ మరియు యాంటీబయోటిక్స్ వినియోగం పై అవగాహన సదస్సు







**నంద్యాల ఆగస్ట్ 22 . పల్లె వెలుగు** :నంద్యాల పట్టణ కేంద్రంలోని తేజస్విని హొటల్ కానారేన్స్ హాల్ నందు నంద్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ మరియు యాంటీబయోటిక్స్ వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సు నందు నంద్యాల జిల్లాలోని అన్నీ మెడికల్ ఏజెన్సీ యజమానులు, కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ లు మరియు మెడికల్ షాప్ యజమానులు హాజరు కావడం జరిగింది. ఈ అవగాహన సదస్సు నందు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మెడికల్ షాప్ యజమానులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా పేషెంట్లకు ఎలాంటి మందులు ఇవ్వరాదని తెలిపినారు. యువతకు మత్తును ఇచ్చే మందులు ఇవ్వరాదని అలా అడిగిన వారి వివరములు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వీటిపై ఈగల్ టీమ్ మరియు పోలీసు వారు ఎప్పటికప్పుడు నిఘా వుంచి గమనిస్తూ వుంటుంది. ఈగల్ ఐజిపి ఆకే.రవి క ృష? ఆధ్వర్యంలో ఈగల్ టీం మొదలు పెట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100 టీమ్ లతో "ఆపరేషన్ గరుడ" అనే పేరుతో మెడికల్ షాప్ ల పైన రైడ్ చేసినారు. అందులో బాగంగా నంద్యాల జిల్లాలోని సుమారు 10 మెడికల్ షాప్ పైన రైడ్ చేసి కొన్ని రకాల మందుల అమ్మకం పైన, హెచ్1 రెజిస్టర్, సేల్స్ మరిన్ని వెయిలేషన్స్ పైన కేసులు నమోదు చేసినారని ముందు రోజుల్లో కూడా ఆపరేషన్ గరుడ 2.0 వుంటుందని అప్పటిలోగా మెడికల్ షాప్ యజమానులు అందరూ కూడా వ్యాపార ద ృష్టా కాకుండా సమాజం పైన భాధ్యత గా ఉండి గరుడ 2.0 రైడ్ లో నంద్యాల జిల్లాలో ఒక్క కేసు కూడా నందు కాకుండా చేసి నంద్యాల జిల్లాకు మంచి పేరు తేవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు తో పాటు నంద్యాల వెంకట రమణ , నంద్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న , కర్నూలు డ్రగ్స్ రమాదేవి, కర్నూల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ జయరాముడు , నంద్యాల జిల్లా కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి , ఈగల్ టీమ్ వారు మరియు నంద్యాల జిల్లాలోని అన్నీ మెడికల్ ఏజెన్సీ యజమానులు, కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ లు మరియు మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ

### -సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

### -నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల ఆగస్ట్ 22 .పల్లె వెలుగు:**

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 12 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిరభ్యంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.

## మహిళల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం.

### నంద్యాల శక్తి టీం..



**మహానంది, పల్లె వెలుగు** మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్, ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు, ప్రసాద్, రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ స్నేహలత పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థినిలకు నంద్యాల ఏఎస్పీ మందా జావలి ఆలోన్స్ ఆదేశాల మేరకు శక్తియాప్, 100, 110,1930, రోడ్డు భద్రత నియమాలు, వన్ స్టాప్ సెంటర్, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్క మహిళ, గ ృహిణులు విద్యార్థులు, బాలికలు వారి యొక్క మొబైల్లో శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్ఒఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీసుస్టేషన్కు, డయల్ 112 నెంబర్కు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్, పార్వతమ్మ, హారిక, సువర? పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని కలిసిన ట్రాఫిక్ సిఐ



**ప్రొద్దుటూరు ఆగస్టు 22 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ గా బదిలీపై వచ్చిన రాజగోపాల్ నేడుఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి స్వగ ృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పొద్దుటూరు కి ట్రాఫిక్ సిఐ గా వచ్చినందుకు ఆయనను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి అభినందించారు. ప్రొద్దుటూరులో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ట్రాఫిక్ సిఐ రాజగోపాల్ కి ఆయన తెలిపారు.

## విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

### బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ- ముంబయి.



కోసిగి మండలం పరిధిలోని సాతనూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న పది మంది ప్రతిభగల విద్యార్థిని, విద్యార్థులకు 25 వేల రూపాయలు నగదు పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బయోస్టాడ్ ఇండియం లిమిటెడ్ కంపెనీ టెరిటరీ మేనేజల్ సాయితేజ, సేల్స్ ఆఫీసర్ బి రఘు కంపెనీ ఫీల్డ్ అడ్వైజర్ వి.రవి, ఎమ్.రవి, వుస్సేని పాల్గొని. ఈ ఏడాది పదవ తరగతి చదువుతున్న పది మంది ప్రతిభా వంతులకు ఒక్కొక్కరికి 2,500/- చొప్పున 25వేల రూపాయలు నగదు సర్టిఫికెట్స్ పంపిణీచేశారు. ఈసందరరేగా సాలుతేజ మాట్లాడుతూ ప్రభుత్వ -పాఠశాలలోని ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించి సంకల్పంతో బయోస్టాడ్ కంపెనీ విద్యార్థిలకు ఉపకారవేతనాలుగు నగదు రూపంలో అందవేస్తున్నామని వివరించారు. ప్రతి ఏడాది జిల్లాల్లో నాలుగు పాఠశాలను ఎంపిక చేసుకొని విద్యార్థులకు ఉపకారవేతనాలని అందజేస్తున్నట్లు తెలిపారు. శ్రీ భీమా ట్రేడర్స్ తుంగభద్ర ప్రొప్రైటర్ పి.ఎల్.జి క్రిష?రెడ్డి సూచనాలతో ఈ కార్యక్రమంను. నిర్విహించడం జరిగింది. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కేశవులు, రాజశేఖర్, లక్ష్మన్న, రాఘవేంద్ర, వాసు, వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యా నగదు ఎంత ఉపయోగపడుతుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గ్వడం జరిగిది.

## నూతన శివాలయం నిర్మాణమును త్వరగ పూర్తి చేయండి



**పాణ్యం, ఆగస్టు 22, పల్లె వెలుగు:** పాణ్యం మండల పరిధిలోని ఎస్ ,కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి ఆలయమును నాణ్యత విషయంలో రాజీ పడకుండా నాణ్యత కలిగిన మెటీరియల్ వాడి త్వరగా శివాలయమును పూర్తి చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ అధికారి స్థపతి పరమేశ్వరప్ప శుక్రవారం నాడు కాంట్రాక్టర్కు తెలిపారు. అనంతరం పరమేశ్వరప్ప మాట్లాడుతూ శివాలయం పునర్నిర్మాణం నిమిత్తము రూ,1 కోటి 25, లక్షల రూపాయలతో సిజిఎఫ్ నిధుల ద్వారా మంజూరు అయినాయి అని ఆయన అన్నారు. వాటి నిర్మాణమునకు సంబంధించి ఇవాళ మార్కింగ్, ఇతర సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈఈ శ్రీనివాసులు, ఏఈ కిరణ్, ఈవో రామక ృష?, అర్చకులు నారాయణస్వామి, కిట్టయ్య స్వామి, గ్రామ నాయకుడు మిలటరీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## దేవుని ఆవులను రోడ్లపై వదిలితే చర్యలు.....

### పంచాయతీ కార్యదర్శి రామక ృష్ణ




**రుద్రవరం. పల్లె వెలుగు :** దేవుని పేరుమీద వదిలిన ఆవులను రోడ్లపై వదిలితే సంబంధిత యజమానిపై చర్యలు తీసుకుంటామని రుద్రవరం మేజర్ పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి రామక ృష? తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో దేవుళ్ళ పేరుతో దాదాపు 30 పైగా ఆవులు దున్నపోతులు వదిలారు అన్నారు. ఈ ఆవులు దున్నపోతులు పంటలపై దాడి చేసి నష్టపరుస్తున్నాయన్నారు. అలాగే రోడ్లపై తిరుగుతూ ప్రజలను వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. కావున సంబంధిత ఆవుల దున్నపోతుల యజమానులు కచ్చితంగా వాటి సంరక్షణ బాధ్యత తీసుకొని ఇంటి దగ్గరే వాటిని కట్టివేసి ఉంచాలని దండోరా ద్వారా గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఇలా చేయని వారిపై పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## పట్టణములో కొరవబడిన పోలీసు నిఘ.

### రెచ్చిపోతున్న అల్లరి మూకలు.

### ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదచారులు.



**పల్లె వెలుగు నంద్యాల.** పట్టణములో పోలీసు నిఘ కొరవపడడంతో అల్లరి మూకలు పట్టణములో రెచ్చిపోతున్నారు. అల్లరి మూకల అల్లర్లకు పాదాచారులు, వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు విమర్శించుకుంటున్నారు. అల్లరి మూకల అల్లర్లకు పాదాచారులు, వాహనదారులు తమ తమ సెల్లులో ఫోటోలు తీస్తుండడంతో అల్లరి మూకలు తప్ప తాగి చట్టాన్ని తమ చేతులకి తీసుకుంటూ సెల్ ఫోన్లలో ఫోటోలు తీస్తున్న ప్రజల చేతుల్లో ఉన్న సెల్ ఫోన్లు లాక్కుంటు గొడవలకు దిగుతున్నారని ప్రజలు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే నందమూరి నగర్ రోడ్లో పీఏ వి కాంప్లెక్స్ దగ్గర అల్లరి మొక్కలు తప్ప తాగి రోడ్డుపై అల్లర్లకు పాల్పడుతున్నారని పలువురు వాపోతున్నారు. ప్రతిరోజు నందమూరి నగర్ రోడ్ పిఏవి కాంప్లెక్స్ వద్ద ఏదో ఒక సమయంలో అల్లర్లు జరుగుతున్నాయని, పోలీసు నిఘా లేకపోవడంతోనే అల్లరి మూకలు అల్లర్లకు పాల్పడుతూ ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పాదచారులు, వాహనదారులు వాపోతున్నారు. పట్టణములో అల్లరిమూకల గొడవలు చేయకుండా పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా అల్లరి మూకలు ఏమాత్రం భయపడడం లేదని, తప్ప తాగి రెచ్చిపోతూ ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. పోలీస్ అధికారులు స్పందించి నందమూరి నగర్ రోడ్ లో పీఏవి కాంప్లెక్స్ వద్ద తప్ప తాగి ఏదో ఒక సమయంలో అల్లర్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తెలుగు గంగ కార్యాలయంలో రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం.



**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె నాగేంద్రప్ప.**

నంద్యాల. పల్లె వెలుగు తెలుగు గంగ కార్యాలయంలో రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం నాగేంద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు, శుక్రవారం నిర్వహించిన రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ నూతనంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనదని, ఈ సందర్భంగా నాగేంద్రప్ప మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగుల బకాయిలు పరిష్కరించాలని సమస్యల తోరణం తో ధర్నాలకు వెళితే ఉద్యోగులను దేశ ద్రోహుల భావించి మన రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ ని అరెస్టు చేసే ప్రయత్నం చేశారన్నారు. అయితే ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయని ప్రభుత్వాలు మసకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 35 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా చెల్లిస్తారో అర్థం కావడం లేదన్నారు. అందుకని జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేసుకోవడం వలన ఇటు ఇల్లు నిర్మించుకోవాలన్న ఉద్యోగుల కల అటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతుందని రాష్ట్ర అధ్యక్షులు అభిప్రాయమని నాగేంద్రప్ప పేర్కొన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగి సమస్యలు ఉంటే తమ సంఘం దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా



ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాది కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు గంగ కార్యాలయం ఉప పర్యవేక్షక ఇంజనీరు జవహర్ రెడ్డి, నాన్ టెక్నికల్ పర్సనల్ అసిస్టెంట్ నరసింహా రెడ్డి, కోటేశ్వర రావు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. విజయలక్ష్మి, సిటీ అధ్యక్షులు సత్యం, ఉపాధ్యక్షులు చెంచమ్మ, యస్ యం ఆర్. టైమ్ స్కేల్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, వేణుగోపాల్ రెడ్డి, ప్రతినిధులు, ఇతర ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు.

**సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ .**



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహనకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న సందర్భంగా సైబర్ నేరాల పట్ల విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండడంతో పాటు మీ తల్లిదండ్రులు, మీ స్నేహితులు బంధువులు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు స్వీయ నియంత్రణ కోల్పోయి సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతున్నారు. తక్కువ ఇన్వెస్ట్మెంట్ తో ఎక్కువ డబ్బులు వస్తాయని, సులువుగా డబ్బులు సంపాదించాలని అత్యాశకు పోయి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకుంటున్నారు. తెలియని వ్యక్తులతో సోషల్ మీడియా ప్లాటారం నందు అనగా వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లో చాటింగ్ చేయవద్దు. మోసపూరిత ఏ పీ కె ఫైల్, ఈ మెయిల్స్,ఇతర యాప్‌లు, లింకులు మొదలగు వాటి ద్వారా హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు.విద్యార్థులు అనవసర లింకేలను, అప్లికేషను లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు గురించి వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలన్నారు.

## నంద్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సెల్ఫ్‌డిఫెన్స్ పై శిక్షణ అనంతరం అవగాహన కార్యక్రమం నిర్వహించిన శక్తి టీం బృందం.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అక్కడ చదువుతున్న బాలికలకు తమకు తాము స్వీయ రక్షణ పొందేందుకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ మహిళల కోసం ఏర్పాటు చేసినటువంటి సెల్ఫ్‌డిఫెన్స్ ప్రోగ్రామ్ ను మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది చేత అక్కడ చదువుతున్న అమ్మాయిలకు వారం రోజులపాటు సెల్ఫ్‌డిఫెన్స్ నందు శిక్షణ అనంతరం వారిచేత నేడు సెల్ఫ్‌డిఫెన్స్ ప్రదర్శన చేయడంతో పాటు అవేర్నెస్ కల్పించడం జరిగింది. ఏదైనా ఆపద సమయంలో తమకు తాము రక్షించుకుంటూ భయాందోళనలు విడనాడి ధైర్యసాహసాలు నెరవేర్చుకోవాలని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం గారు వారికి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.




## సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యమా విద్యుత్ శాఖ సోమరితనమా



పోరుమామిళ్ల ఆగస్టు 22 పల్లె వెలుగు పోరుమామిళ్ల అంబేద్కర్ సర్కిల్ నుండి రంగసముద్రం పంచాయతీ పోరుమామిళ్ల పంచాయతీ మెయిన్ రోడ్డు లో ఉన్నటువంటి కరెంటు స్తంభాలకు వీధిలైట్లు లేనందువలన చీకటి పడినప్పుడు నుండి ఎంతోమంది ఈ రోడ్డు పనుల అసంపూర్తిగా ఉన్నందున. నడిచిపోయే వాళ్ళు కావచ్చు బైకుల మీద కావచ్చు ప్రతిరోజు ఏదో విధంగా కిందపడుతూ దెబ్బలు తగిలించుకుంటూ ఉన్నారు గత రెండు సంవత్సరముల నుండి ఈ రోడ్డు పనుల వల్ల వీధిలైట్లు సచివాలయం సిబ్బంది మరియు విద్యుత్ అధికారుల వలన ప్రజలకు అసౌకర్యం కలుగుతుంది. అని చూడకుండా వాళ్ల పనులు వాళ్ళు చేసుకుంటున్నారు తప్ప. ప్రజల ఎలా పోతే మాకేంటి అనే ఆలోచనలో ఉన్నారు .ఈ దారి వెంబడి ఎంతోమంది ప్రయాణిస్తూ ఉంటారు. పక్కనే గవర్నమెంట్ హాస్పిటల్ ఉంది దాని ప్రక్కనే ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి అక్కడ రోజుకు పదుల సంఖ్యలలో రాత్రిపూట కింద పడుతున్నారు. వేలకు వేలు కరెంట్ బిల్లులు వసూలు చేస్తూ మానవులకు హక్కుల ఉల్లంఘన చేస్తూ ఉన్నారు. ఇప్పుడైనా సంబంధిత అధికారులు కాస్త నిద్రలేచి ప్రజలకు అసౌకర్యం కలకుండా వీధి దీపాలు త్వరితగతిన అన్ని స్తంభాలకు అమర్చవలసిని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ఫణి రావు కోరడమైనది. పెన్షనర్స్ రూము దగ్గర నుండి బస్టాండ్ వరకు ఎక్కడ కూడా చీకటి లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా. చీకటిలో మందుబాబులకు ఆశ్రమం కల్పించకుండా. ఈ రోడ్డు గుండా క్షేమంగా ప్రయాణం చేసేటట్లు మంచి లైటింగ్ వచ్చేటువంటి క్వాలిటీ గల విద్యుత్ దీపాలు అమర్చగలరు. పెన్షనర్స్ బిల్డింగ్ లో కూడా చాలా చీకటిగా ఉంది . గవర్నమెంట్ కాలేజ్ నందు .గవర్నమెంట్ గ్రౌండ్ లో గవర్నమెంట్ హాస్పిటల్ ముందు ప్రతి పాయింట్ దగ్గర విద్యుత్ దీపాలు పెట్టవలెనని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు చెప్పడమైనది.



## దాసరిపల్లె - ప్రొద్దుటూరు వయా దువ్వూరు ఆర్టీసీ బస్సు వేపించండి

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను కోరుతున్నారు - దాసరిపల్లె, నీలాపురం, మూడిండ్ల పల్లె, రాంసాయినగర్ గ్రామాల మహిళలు**




దువ్వూరు ఆగస్టు 22 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి స్త్రీ శక్తి పథకం ఆర్టీసీ బస్సులలో మహిళల ఉచిత ప్రయాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. కానీ దువ్వూరు మండల పరిధిలోని దాసరి పల్లె, నీలాపురం, మూడిండ్లపల్లె, రామ్ సాయి నగర్ గ్రామాల మహిళలు తమ గ్రామాలకు అసలు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని నిత్యం ప్రతిరోజు ఆసుపత్రులకు మరియు వ్యక్తిగత అవసరాల నిమిత్తం నిత్యం వందలాది మంది ప్రొద్దుటూరుకు వెళ్లి వస్తుంటారు అని కానీ తాము బస్సు ఉచిత బస్సులలో ప్రయాణించుటకు అసలు బస్సు సౌకర్యమే లేదని ప్రమాదమని తెలిసినా కూడా ఆటోలలో ప్రైవేట్ బస్సులలో ప్రయాణించవలసి వస్తుందని వాపోయారు. కావున మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తమకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.కనీసం ఉదయం 9 గంటలకు మరియు సాయంత్రం ఐదు గంటలకు రెండు సింగల్స్ అయినా వేస్తే ఉపయోగకరంగా ఉంటుందని కోరుకుంటున్నారు.

## జెయన్టీయూ అనంతపూర్ నుండి డాక్టరేట్ పొందిన గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

**జెఎన్టీయూ నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆత్మీయ మిత్రుడికి అభినందనలు తెలిపిన ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి.మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి.**



రాజుపాలెం ఆగస్టు 22 పల్లె వెలుగు కడప జిల్లా, రాజుపాలెం మండలం, టంగుటూరు గ్రామానికి చెందిన గోపిరెడ్డి వెంకట రామి రెడ్డి పెద్ద కుమారుడు గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు ఈ బుధవారం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెయన్టీయూ), అనంతపూర్ నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి.) డిగ్రీని అందుకున్నారు. ప్రస్తుతం ఆయన అరాజెన్ లైఫ్ సైన్సెస్ (మునుపటి పేరు జివికె బయోసైన్సెస్) సంస్థలో పనిచేస్తున్నారు. "ఫ్యూజ్డ్ పైరాజోల్ పైరిడిన్స్/పైరిమిడిన్స్ మరియు ఇమిడాజో పైరిడిన్ డెరివేటివ్స్ క్యాన్సర్ వ్యతిరేక ఏజెంట్లుగా రూపొందించడం, సంశ్లేషణ, మూల్యాంకనం మరియు మాలిక్యూలర్ డాకింగ్ అధ్యయనాలు" అనే అంశంపై చేసిన పరిశోధనకు ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేయబడింది. ఈ డిగ్రీని జెఎన్టీయూ అనంతపూర్ విశ్వవిద్యాలయానికి చెందిన మూల్యాంకన డైరెక్టర్ ప్రొఫెసర్ వి. నాగ ప్రసాద్ నాయుడు గారు అధికారికంగా ప్రకటించారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ కె. బి. చంద్ర శేఖర్ గారి పర్యవేక్షణలో జరిగింది. ఆయన ప్రస్తుతం విశ్వవిద్యాలయం మాజీ వైస్-చాన్సలర్ మరియు జెఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, అనంతపురంలో రసాయన శాస్త్ర ప్రొఫెసర్ గా పనిచేశారు.ఇప్పటివరకు ఈ పరిశోధన ఆధారంగా నాలుగు పరిశోధనా వ్యాసాలు అంతర్జాతీయ స్థాయి పత్రికల్లో ప్రచురితమయ్యాయి, మరియు ఇండియన్ జర్నల్ ఆఫ్ కెమిస్ట్రీ వంటి అంతర్జాతీయ మరియు జాతీయ ఖ్యాతి గల జర్నల్స్ లో ప్రచురించబడ్డాయి. అదనంగా, ఈ పరిశోధన ఆధారంగా మూడు పేటెంట్లు సమీక్షలో ఉన్నాయి. తన పరిశోధన గ్రంథాన్ని తండ్రి గోపిరెడ్డి వెంకట రామి రెడ్డి గారు మరియు తల్లి లక్ష్మీ నారాయణమ్మ గారికి అంకితం చేశారు. కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు ఆయన డాక్టరేట్ పొందినందుకు గర్వంగా, ఆనందంగా సంతోషించారు. ఇందులో భాగంగానే ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తన చిన్న నాటి బాల్య స్నేహితునికి డాక్టరేట్ పొందిన సందర్భంగా చరవాణిలో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపి,అభినందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.బంధువులు, శుభాకాంక్షలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఇక ఆటలు ఆడేద్దాం

**గజ్జహల్లిలో క్రికెట్ నెట్ ఏర్పాటు**

**ఆర్టిటి ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు**

**ప్రారంభించిన కూటమి నాయకులు, అంబేద్కర్ యూత్**

**అందరి సహకారంతో - 50 వేల రూపాయల ఖర్చుతో**

హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 22 మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో గ్రామ పెద్దల సహాయ సహకారాలతో దాదాపుగా 50వేల రూపాయల ఖర్చుతో క్రికెట్ నెట్ ఏర్పాటు చేశారు. ఆర్టిటి ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఈ క్రికెట్ నెట్ శుక్రవారం కూటమి నాయకులు, అంబేద్కర్ యూత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు రాజా గౌడ్, గ్రామ సర్పంచ్ తనయుడు గిరిమల్ల, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, పూజా రామలింగ, ముల్ల నబీరసూల్, డి సి బజ్జన్న, డీలర్ వంప, నాగిరెడ్డి ,స్కూల్ ఛైర్మన్ శేషప్ప , జనసేన యువనాయకుడు వీరయ్యప్ప, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పైగేరి రంగప్ప, పైగేరి పర్వప్ప,గంటేల బసలింగ ,పైగేరి నాగప్ప యేసప్ప,సుగురు మౌనేష్ ,బాదినేహాల రామలింగ, ఉమేష్, శంకరయ్య శెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల చదువుకున్న పిల్లల కోసం క్రికెట్ నెట్ ను ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. గ్రామంలో పాఠశాలలో దాదాపుగా 700కు పైగా పిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారు కానీ వాళ్ళు ఆటలాడుకోవడానికి ఆట స్థలం లేకపోవడంతో పిల్లలు ఆటలకు చాలా దూరమవుతున్నారని ఉద్దేశంతోనే అంబేద్కర్ యూత్ దృష్టిలో ఉంచుకుని ఈ క్రికెట్ నెట్ ను ఏర్పాటు చేయడం చాలా మంచిదైందన్నారు. అలాగే నేటి బాలలు మొబైల్ ఫోన్లు చెడు వ్యసనాలకు శారీరక మానసిక ఇబ్బందులు నుంచి దూరం అవుతారని ఉద్దేశంతోనే ఈ ఆట స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, మద్దిలేటి స్వామి, సచివాలయం సిబ్బంది, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పెద్ద కెంచప్ప ,బి నాగప్ప, బి ఆంజనేయులు ,మూర్తి, జి కెంచప్ప మధు, అంజినప్ప, లింగప్ప, పర్వప్ప, చంద్రప్ప, యల్లప్ప,ఆంథోని, దళిత యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రుద్రవరంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు.



రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరంలో మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు బండల శీను ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం చిరంజీవి అభిమానులు ఆయన చిత్రపటం ముందు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అలాగే స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలనచిత్ర రంగంలో మెగాస్టార్ వెలుగొందుతున్న చిరంజీవి చిరంజీవిగా కలకాలం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయన నటిస్తున్న విశ్వంభర చిత్రం అఖండ విజయం సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు గంతిసురేష్, ఓబులయ్య, దస్తగిరి ,శీను పనింద్ర, నాగేంద్ర , మల్లి, ఇంకా పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం మానుకోవాలి.

**-ఉయ్యాలవాడ టిడిపి నాయకుడు మూలింటి మద్దిలేటి.**



కర్నూలు. పల్లె వెలుగు:ఒరకొల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో టిడిపి నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలని ఉయ్యాలవాడ గ్రామ టిడిపి నాయకుడు మూలింటి మద్దిలేటి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అధికారులు టిడిపి నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని కొన్ని దినపత్రికలో వచ్చిన వార్తలు అవాస్తవమని ఆయన పేర్కొన్నారు గ్రామంలో వీఆర్వోలు వీఆర్‌ఏలు గ్రామ అధికారులు మంచి సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని గ్రామాన్ని అభివృద్ధి చేయాలంటే అధికారులతో టిడిపి నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు అందిస్తున్నామన్నారు తల్లికి వందనం ద్వారా విద్యార్థుల తల్లులకు తల్లికి వందనం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు గ్రామంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి. గౌరవ వెంకట్ రెడ్డి. ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

### డా.కె. వేణుగోపాల్, సీఈఓ సెట్కూరు..



**కోసిగి, ఆగస్టు – 22 (పల్లె వెలుగు):** జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోసిగి లో మత్తుపదార్థాల వ్యసనం – పర్యవసానాలు అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా.కె. వేణుగోపాల్ మాట్లాడుతూ యువత తెలిసి తెలియని వయసులో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, డ్రగ్స్ వ్యసనం వల్ల దొంగతనాలు చేయడం లేదా డ్రగ్స్ సరఫరా ముఠాల మాటలు విని డ్రగ్స్ ను ఒక చోటి నుండి ఇంకొక చోటికి చేరవేయడం చేస్తూ వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలకు చాకోలెట్ రూపంలో మత్తుపదార్థులు విస్తరిస్తున్నాయని, మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా లోబర్చుకొని, మనిషి ప్రవర్తనను, నడవడికను మార్చి భవిష్యత్తును పూర్తిఅంధకారం చేస్తాయని వీటిని కొనటానికి నేరాలు చేయడం జరుగుతుందని, నార్కోటిక్స్ డ్రగ్స్ వినియోగం లేదా సరఫరా చేస్తూ దొరికితే 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు. ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ సాగర్ మాట్లాడుతూ పరిసరాలలో మత్తు పదార్థాల అమ్మడం జరిగిన, తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నివారణకు ఈగల్ అనే ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి మత్తుపదార్థాల నివారణకు కృషి చేస్తున్నాయని తెలిపారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ టి.లక్ష్మి దేవి గారు మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయసులో చదువు మీదనే మనసు లగ్నం చేసుకొని అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలని, చెడు స్నేహాలకు, దురలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## భక్తులకు కనువిందు..

### శ్రీ కామేశ్వరి అమ్మవారి అలంకారం





**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని పలు రకాల పండ్లతో మాలలు చేసి అమ్మవారికి అలంకరణ చేశారు. శుక్రవారం తెల్లవారుజామున శ్రీ కామేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలు సహస్రనామ అర్చన పూజలను వేద పండితులు వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దాతల సహకారంతో సేకరించిన పండ్లతో ప్రత్యేక అలంకరణ చేసి అష్టావిధ మహా మంగళ హారతులు ఇచ్చి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారిని పండ్లతో చేసిన అలంకారం భక్తులకు కనువిందు చేసింది.స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. ఈవో ఎన్ .శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.



## కార్యకర్తల సేవలను పార్టీ గుర్తిస్తుంది

### ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సేవలను గుర్తిస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహంలో గాజులపల్లె టిడిపి నేత గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డికి గోపవరం సొసైటీ చైర్మన్ గా పదవి ఇచ్చినందుకుగాను మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యేను పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకుల సేవలను గుర్తిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శివ శంకర చౌదరి,మండల క్లస్టర్ ఇంచార్జ్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,జిల్లా రైతు కమిటీ అధ్యక్షుడు ఒంటెద్దు ప్రతాప్ రెడ్డి,తెలుగు గంగ డిస్ట్రబుటరీ చైర్మన్ క్రాంతి కుమార్ యాదవ్, పాశం శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## మహానందీశ్వరునికి పల్లకి ఉత్సవం



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# ఫ్రైడే డ్రై డే ప్రాధాన్యత ఏమిటంటే





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 22 :** ఫ్రైడే డ్రై డే సందర్భంగా వాటి ప్రాధాన్యత గురించి కార్యకర్త చక్రవర్తి శుక్రవారం నాడు వివరించారు. దోమలు మంచినీటి మీద ఎక్కువగా గుడ్లు పెడతాయని మనం నీటిని గచ్చుల నుండి తొలగించినప్పుడు ఆ గుడ్లు కానీ లార్వా కానీ ప్యూపాకాని పెరగటానికి అవకాశం ఉండదన్నారు. ఇలా చేసే ప్రయత్నంలో ప్రజలు ఆరోగ్య కార్యకర్తలకు ఆశాలకు సహకరించడం వల్లనే దోమలు అభివృద్ధి కొంతవరకు తగ్గుతుందని అన్నారు. మలేరియా డెంగ్యూ సీజనల్ వ్యాధుల గురించి ప్రజలు కూడా అవగాహనతో తెలుసుకోవాలని అన్నారు. అప్పుడే ఎక్కువ శాతం ప్రజలకు జబ్బులు దూరం అవుతాయని ఎక్కువగా ఆడ ఎనాఫిలిస్ దోమ పుట్టినందు వల్లనే మలేరియా జ్వరాలు వస్తాయని ఇది ఒక పారాసైట్ మలేరియా జ్వరం రావడానికి వాహకంగా పనిచేస్తుందని అన్నారు. ఇలా ఆడ ఎనాఫిలిస్ దోమ మంచినీటిలో దాదాపుగా జీవిత కాలంలో ( 28 రోజులు) 800 నుంచి 1000 గుడ్లు పెడుతుందని ఈ దోమలు దాదాపుగా రెండు కిలోమీటర్ల దూరంగా ప్రయాణం చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. డెంగ్యూ జ్వరాలు రావడానికి ఈ దోమలే కారణమని ఈ డెంగ్యూ అనేది వైరల్ జ్వరాలు కూడా ఆడ ఎనాఫిలిస్ దోమ కారణమని అన్నారు. ఈ దోమ కేవలం పగటి పూట మాత్రమే అది కూడా మోకాలికింది భాగంలోనే కుడుతుందని ఇవి ఎక్కువ ఎత్తుకు ఎగర లేవు అని కేవలం మూడు అడుగుల ఎత్తుకంటే ఎగర లేవని ఈ దోమలపై సన్నని చారలు ఉంటాయని, దీనిని టైగర్ దోమ అని కూడా పిలుస్తారని అన్నారు. ఈ దోమ కుట్టడం వల్ల అధికంగా జ్వరము తలనొప్పి వాంతులు కంటి వెనుక భాగంలో నొప్పిగా ఉండటం కండరాలు నొప్పులుగా ఉండటం చర్మంపై గుండ్రంగా ఎర్రగా దుద్దులు మచ్చలు రావడం వలన కొన్ని సందరాేలో రక్తంలో ప్లేట్ల శాతం తగ్గడానికి అవకాశం ఉంటుందని అన్నారు. దీనిపై అశ్రద్ధ వలన తెలియని తన వలన ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వల్ల మరొకవైపు పరిశుభ్రతపై నిర్లక్ష్యంగా ఉండటం వల్ల చిన్న వయసులోనే పిల్లలకు ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ విషమ పరిస్థితులను దాటి ఆరోగ్య పరిస్థితి అభివృద్ధి కోసం తమ వంతు సమంగా ఆరోగ్యం పై శ్రద్ధ అవగాహన కలిగిన సమయములో మాత్రమే ఈ వ్యాధులు దూరం అవుతాయని మన ఇంటి పరిసరాలను ఎవరికి వారు నైతికంగా ఉండి పరిశుభ్రం చేసుకునేందుకు ముందుకు వస్తూనే ఆరోగ్య పరిస్థితి బాగుంటుందని అన్నారు. కిటికీలకు మెస్సు వేయించుకోవాలని సాయంత్రపు సమయంలో తలుపులు వేసుకోవాలని చిన్నపిల్లలకు ఫుల్లుగా కాళ్లకు చేతులకు దుస్తులు వాడాలని దోమలను చంపే పరికరాలను వాడుకోవాలని ఇంటి ప్రాంగణంలో బంతిపూల చెట్లను తులసి మొక్కలను పుదీనా వంటి మొక్కలను పెంచడం వల్ల దోమలు ఇంటి పరిక్షల్లో చాలా వరకు రాకుండా ఉంటాయని అన్నారు. మన పరిసరాల్లోని వాడుకలో లేని గచ్చులలోని నీటిని వాడి పడేసిన కొబ్బరి బోండాలలోని నీటిని, పాత టైలర్ లోని నీటిని, పూల కుండీలలో నీటిని, వాడుకలో లేని కూలర్ లలో నీటిని, ఫ్రిడ్జ్ వెనుక ఉన్న నీటిని, ట్రే లోని నీటిని పాడుబడ్డ ఇళ్లలో గచ్చులలో నీటిని, వడ్లపాకలలో వాడని నిలువ ఉన్న నీటిని, ఇళ్లపై వాడుకలో లేని నేటి ట్యాంకులలోని నీటిని, పాత పాత్రలలోని వాడని నీటిని, వాడుకలో లేని రోజు నీటిని మనం ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడానికి సిద్ధం కావాలని అన్నారు. గుడ్డు- లార్వా- ప్యూపా- దోమ,ఇలాంటి దశల వారీగా దోమ తయారవుతుందని మనం ఇలా క్లీన్ చేయడం వల్ల గుడ్లు, లార్వాలు, ప్యూప దోమలు అభివృద్ధి చెందవ ని అన్నారు. మనం చేసే అశ్రద్ధంలో ఇతరులకు ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి మనమే పరోక్షంగా కారణం అవుతున్నామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. మన దోమలు కుట్టకుండా ఏమి చేయలేము కానీ, దోమలు కుట్టకుండా మాత్రం మనం ఈ కార్యక్రమాలు చేయగలగాలని అన్నారు కేవలం అశ్రద్ధ వలన ప్రాణమీదకు వచ్చేదాకా ప్రాణం మీదకు ఆరోగ్య సమస్యలను తెచ్చుకోవడం అలవాటు అయినది కావున, ఆసుపత్రికి వేలకు వేల రూపాయలు ఆరోగ్యం కోసం తప్పనిసరిగా ఖర్చు చేసుకునే ప్రమాదం ఉంది. అన్నప్పుడు తన దగ్గర లేకున్నా అప్పు చేసి మరీ ప్రైవేట్ హాస్పటల్ ఖర్చు చేస్తున్నామని అన్నారు. ఇలా ఖర్చులు చేసే దానికి బదులుగా మీరు అశ్రద్ధ నిర్లక్ష్యం కారణంగా మీరే మీ ఆరోగ్య పరిస్థితి గురించి పిల్లల ఆరోగ్యం గురించి ముసలి వారి ఆరోగ్యం గురించి అనారోగ్యం పాలు అయిన వారి గురించి ముందస్తు చర్యగా మీరు చేసే చిన్న పనుల వల్ల అందరికీ ఆరోగ్యం ఉంటుందని అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు ఆశలు మీ ఇంటికి ఇంటి పరిసరాలు సందర్శించినప్పుడు మీరు వారికి సహకారాన్ని అందించడం వల్ల మీకు మీ కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే స్థాయిలో మా వారికి సిబ్బంది మీకు అందుబాటులో ఉంటారని అన్నారు. మీరు చేయవలసినది మాకు సహకరించిన వాళ్ళ మేము ప్రజలకు సంపూర? ఆరోగ్యం గా మా బాధ్యతగా వహిస్తామని ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి చైర్మన్ ప్రమాణ స్వీకారం.

### – చైర్మన్ గా ప్రమాణం చేసిన శ్రీమతి కమ్మరి పార్వతమ్మ...

### కార్యక్రమంలో పాల్గొన్న పెద్దకడుబూరు విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు నరసింహ ఆచారి.



**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం ఆగస్టు 22 :-** విజయవాడలోని గొల్లపూడి స్టేట్ బీసీ భవనము నందు శ్రీమతి జీడి ఉమాదేవి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం సంక్షేమ అభివృద్ధి చైర్మన్ గా శ్రీమతి కమ్మరి పార్వతమ్మ శుక్రవారం ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరవ చరిత రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ శ్రీ మల్లెల రాజశేఖర్, తెలంగాణ మాజీ సభ అధ్యక్షులు విశ్వబ్రాహ్మణ మధుసూదనాచారి, రాష్ట్ర జేఏసీ చైర్మన్ శ్రీ పావులూరి హనుమంతరావు పాల్గొన్నారు. అలాగే శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామీ మరియు ఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వామి ఆశీర్వాదముతో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చిన విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల సమక్షంలో అధికారికంగా శ్రీమతి జీడి ఉమాదేవి విశ్వబ్రాహ్మణ కమ్మరి పార్వతమ్మ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెద్దకడుబూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహ ఆచారి మరియు ఎమ్మిగనూరు, కర్నూలు అధ్యక్షులు పాల్గొన్నారు. విజయవాడ బీసీ భవనంలో కమ్మరి పార్వతమ్మ ను శాలువా, పూలమాల లతో ఘనంగా సన్మానించి అభినలు తెలిపారు...

## శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ మొదటి సంవత్సరం డిగ్రీలో చేరుటకు అడ్మిషన్ల ప్రక్రియ:

### కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి:



**శిరివెళ్ళ: పల్లె వెలుగు**– మండల పరిధిలోని ఎర్రగుంట్ల శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా మొదటి సంవత్సరం డిగ్రీలో చేయుటకు అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుంది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రావతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 బి26 సంవత్సరం మొదటి సంవత్సరం డిగ్రీలో చేరుటకు ఆన్లైన్ ఆఫ్ లైన్ ద్వారా అడ్మిషన్లు కొనసాగుతున్నాయని , ఎర్రగుంట్ల,శి రివెళ్ళ ,యాళ్ళూరు రుద్రవరం గ్రామాల పరిసర ప్రాంతాలలో ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు వెంటనే తమ దరఖాస్తు ఫారములను ఇచ్చి మొదటి సంవత్సరంలో డిగ్రీలో అడ్మిషన్లు పొందవచ్చునని తెలియజేశారు. వెబ్సైటు లింకు ద్వారా ఫీ ప్రాసెసింగ్ చెల్లించి కూడా అడ్మిషన్లు పొందవచ్చునని ఓసి వారు 400 రూపాయలు, బిసి వారు 300 రూపాయలు ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 200 రూపాయలు ప్రాసెసెంగ్ ఫీజు చెల్లించ వలయునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి తెలిపారు. కళాశాలలో ఫస్ట్ బి ఎ హానర్స్ హిస్టరీ ,2 ఫస్ట్ బి ఎస్ సి హానర్స్ కెమిస్ట్రీ ,3 ఫస్ట్ బీఎస్సీ హానర్స్ కంప్యూటర్ సైన్స్ ,4. ఫస్ట్ బి ఎస్ సి హానర్స్ జువాలజీ ,5. ఫస్ట్ బీకాం హానర్స్ కంప్యూటర్ అప్లికేషన్స్. పైన తెలిపిన కోర్సులలో చేరిన వారు వెంటనే తరగతులకు హాజరు కావచ్చు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి తెలిపారు.

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి:

### ఎస్సై దిలీప్ కుమార్



**హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 22** హొళగుంద మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక స్వామి మండపాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్సై దిలీప్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన హెబ్బటం, పెద్ద గోనె హాల్, ఎండి హళ్లి,ఇంగలదహాల్ గ్రామాల్లో పర్యటించి పండగ సమయంలో గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, కక్షలు, కుతంత్రాలతో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నిబంధనలు పాటించాలని సూచించారు.

## కన్న తల్లి విగ్రహావిష్కరణ

బనగానపల్లె పట్టణ నగర శివారులో ఉండే రవ్వలకొండపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానం దేవాలయం , ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రధాన అర్చకులు అయిన బాలిశెట్టి పావన నరసింమూర్తి తన అమ్మగారైనటువంటి శ్రీమతి బాలిశెట్టి సుబ్బ నరసమ్మ గారి విగ్రహాన్ని ఆవిష్కరించి, పూజలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తల్లి రుణం ఎన్నటికీ తీర్చుకోలేమని నవమాసాలు మోసి, కని మనకు ఊడిగలు చేసినటువంటి తల్లికి ఎంత సేవ చేసినా! అది రుణం తీర్చుకోలేమని అన్నారు. నేను మా తల్లి కి రెండవ సంతానం ఆమె గర్భంలో జన్మించినందుకు నేను ఎంతో పుణ్యం చేసియున్నాను. తర్వాత ఈ దేవాలయం కట్టడం ఆమె పుణ్యమే. అలాగనే తల్లి, తండ్రి, గురువు, దైవం ముందు మనకు తల్లి ప్రత్యక్ష దైవం మనకు బడిలో కంటే ముందుగా అమ్మే మనకు టీచరు ఆమె లేనిది జన్మే లేదు. మనకు ఈ ప్రపంచాన్ని చూపించిన తల్లికి ఎంత చేసిన రుణం తీర్చుకోలేము అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ మల్లికార్జున మూర్తి బనగానపల్లి సూరి, భాష, వెంకటసుబ్బయ్య, శేఖర్ కడప నుండి వెంకటేశ్వర్లు ప్రొద్దుటూరు నుండి శ్వేత, మునయ్య, రమణమ్మ, వెంకటలక్ష్మి,కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం: యూటీఎఫ్..



**కోసిగి, ఆగస్టు – 22 (పల్లె వెలుగు):** అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ రంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కౌలన్న, కోసిగి మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న డిమాండ్ చేశారు. యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పల్లెపాడు మరియు కోసిగి లోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెస్మెంట్ బుక్లెట్ పేరుతో నూతనంగా తెచ్చిన పరీక్ష విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని,పాత పద్ధతిలోనే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న బోధనేతర పనులను, యాప్ ల భారాన్ని ఎత్తి వేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ఉపాధ్యాయులకు బోధన కు సమయం సరిపోకుండా, బోధనేతర పనులకే పరిమితం చేశారన్నారు. బోధనేతర పనులు వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉపాధ్యాయులందరినీ ఏకం చేసి పోరాటాలకు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, శాంతన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణమాసం సందర్భంగా కోటగుళ్లలో గోమాతలకు పూజలు





**శివనామ స్మరణతో మార్మోగిన కోటగుళ్లు**
**అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన**
**సిపి, సాయి చైతన్య, కీర్తి దంపతులు**
**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**భూపాలపల్లి ఆగస్టు 22 పల్లె వెలుగు ప్రతినిధి:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లోశ్రావణమాసం చివరి శుక్రవారం కోట గుళ్ళు గోశాల గోమాతలకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రతి శ్రావణమాస చివరి శుక్రవారం గణపేశ్వరునికి భవానీ మాతకు నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. వారు అందజేసిన పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం అమావాస్య పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగాయి అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. స్వామివారికి భవాని మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



## మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని సాంబమూర్తి దేవాలయ ప్రాంగణంలో శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

### అధ్యక్షులుగా క్యాతరాజు రమేష్



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 22** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గల శ్రీ సాంబమూర్తి దేవాలయంలో శుక్రవారం రోజున శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవ నూతన కమిటీ ఉత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భైరవ బట్ల వెంకటేశ్వర శర్మ సమక్షంలో నూతన కమిటీనీ ఎన్నుకున్నారు అధ్యక్షులుగా క్యాతారాజు రమేష్, ఉపాధ్యక్షులుగా దేవు నూరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా వెల్దండి ప్రకాష్, కోశాధికారిగా బత్తిని రాజు, సహాయ కార్యదర్శిగా ఎర్రబాటి మహేందర్, అన్నారపు కుమార్ కార్యవర్గ సభ్యులుగా వీణవంక నవీన్, క్యాతారాజు రజనీకాంత్, సూర్నేని మణికర్, గుడి మల్ల రమేష్, తంగళ్ళపల్లి వీరబ్రహ్మం, వీణవంక ప్రసాద్, కటుకూరి శ్రీధర్, దేవు నూరి అశోక్, చాట్ల రాజు, పుట్ట అజయ్, హరీష్ ను ఎన్నుకోవడం జరిగినది

## సమర్ధవంతంగా పనిచేసిన,పిపి,పోలీసు అధికారులను సన్మానించి,అభిందించిన :జిల్లా ఎస్పీ





**భూపాలపల్లి ఆగస్టు 22 పల్లె వెలుగు ప్రతినిధి:** మహాముత్తారం మండలానికి చెందిన ఇద్దరు నిందితులకు. గురువారం హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో పాటు, కీలకమైన కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పనిచేస్తున్న పిపి ఎదులాపురం శ్రీనివాస్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జునరావు, మహా ముత్తారం ఎస్సై మహేంద్ర కుమార్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ ఏఎస్సైవెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ రమేష్ ను శుక్రవారం. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ మెమంటోలు అందజేసి, ఘన%శీ%గా సన్మానించి అభినందించారు. మహా ముత్తారం మండల పరిధిలో మార్చి నెలలో మహబూబ్ పల్లి కి చెందిన అర్నేని నరేష్, అనే వ్యక్తి మహిళను అత్యాచార చేసిన కేసులో 10 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష , మరియు ఇదే నెలలో కనకనూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య, అను వ్యక్తి మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష, మరియు 25వేల రూపాయల జరిమానా, అలాగే ఏప్రిల్ నెలలో మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడైన గౌరవేణి అర్జున్ అను వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా విధించడం అయినది. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో ఎవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, తప్పు చేస్తే చట్ట పరంగా శిక్ష నుంచి తప్పించుకోలేరని అన్నారు. క్షణికావేశంలో గాని మద్యం మత్తులో గాని నేరాలకు పాల్పడి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. ఆలాగే పోలీసు అధికారులు భవిష్యత్తులో కేసుల నుంచి నిందితులు తప్పించుకోకుండా, సమర్ధవంతంగా పనిచేయాలని అన్నారు.

# శాయంపేటలో ఘనంగా పనుల జాతర కార్యక్రమం





**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**
**- యంజేపీ స్కూల్ లో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.. వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే..**
**- పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్న ఎమ్మెల్యే..**

**భూపాలపల్లి ఆగస్టు 22 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని శాయంపేట మండలంలో జరిగిన పనుల జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని యంజేపీ(బాలురు) పాఠశాలలో నరేగా నిధులు రూ. 20 లక్షలతో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఎమ్మెల్యేకు పత్తిపాక గ్రామానికి చెందిన యంజేపీ స్కూల్ విద్యార్థి జగన్(8వ తరగతి) తాను తయారుచేసిన హ్యాండ్ క్రాఫ్ట్ ను ఎమ్మెల్యే కు అందజేశాడు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు రూ. 3 లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపించడంతో చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.




## ప్రతిష్టాపనకు ముందుకొచ్చిన దాతలు నగదు అందజేత



**భూపాలపల్లి ఆగస్టు 22 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో త్వరలో రానున్న కార్తీకమాసంలో ఆలయంలో నవగ్రహ శివలింగ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాన్ని జరపనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు అదేవిధంగా శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు నవగ్రహ విగ్రహాల నమూనాను పరిశీలించి శిల్పులను కలిసి వారికి అడ్వాన్స్ అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి శుక్రవారం గణపురం మండల కేంద్రానికి చెందిన బోళ్ళ లక్ష్మి సదానందం ముదిరాజ్ దంపతులు 20.000?రూపాయలను అదేవిధంగా బూర కరుణ రాజేష్ దంపతులు 20.000? రూపా యలను ఆలయ కమిటీ అధ్యక్షులు కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూల శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి మాదాసు మొగిలి మాదాసు అర్జున్ బూర రాజగోపాల్ దైవాల భద్రయ్య పాండవుల భద్రయ్య ఉయ్యాల బిక్షపతి భక్తులు పాల్గొన్నారు.

# పల్లెలు మురిసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర








### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి ఆగస్టు 22 పల్లె వెలుగు ప్రతినిధి:** గ్రామాలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025ను చేపట్టినట్లుభూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. పల్లెలు మురిసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025 కార్యక్రమాన్ని చేపట్టినట్లు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి చిట్యాల మండలంలో 40 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులకు, 3 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, టేకుమట్ల మండలం మందవారిపల్లిలో 20 లక్షల ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను ఏకకాలంలో ప్రారంభించటానికి పనుల జాతర-2025 కార్యక్రమానికి

శుక్రవారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కొత్త పనులకు భూమిపూజతో చేపట్టిన అన్ని పనులు రానున్న సంవత్సరం మార్చి చివరి నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అవసరమైన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ శాని టరీ కాంప్లెక్స్ లు, గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పూర్తయిన పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. ఇందిరా మహిళాశక్తి ఉపాధి భరోసా కింద చేపట్టే జీవనోపాధి కార్యక్రమాలు, మహిళా సంఘాలకు కోళ్లు, పశువుల, గొర్రెల షెడ్లు, వ్యవసాయ బావుల నిర్మాణంతో పాటు పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు వంటి పనుల మంజూరు పత్రాలు అందచేశారు. ఫల వనం.. వనమహోత్సం కింద ఈత, తాటి, పండ్లతోటల పెంపకం చేపట్టే లబ్ధిదారులను గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వ తాజా నిర?యంతో పల్లెల్లో నూతన పనులు ప్రారంభించేందుకు.. వాటిని పూర్తిచేసేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు బాటలు పడనున్నాయని, ఉపాధి హామీ కూలీలు, స్వయం ఉపాధి పొందేవారికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరమైనదని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ..జిల్లాలో 1075 పనులను పనుల జాతర కార్యక్రమం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. .ఇందుకోసం 3.93 కోట్లు అంచనా తయారు చేసినట్లు తెలిపారు. అలాగే స్వఛ్ఛ భారత్ మిషన్ గ్రామీన్ లో 375 పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ ఉపాధి పనిదినాలు చేసిన దివ్యాంగుల కుటుంబాలు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బందిని, భూగరజేలాలు, చెట్ల పెంపకంలో భాగస్వాములయిన వారిని సన్మానించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, స్వఛ్ఛ భారత్ మిషన్ గ్రామీన్ పనులు, పల్లె ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష?, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఎంపిడీవోలు అనిత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబా నియామకం.

**ఆగష్టు 22,( పల్లె వెలుగు దినపత్రిక )** తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియామకం. శుక్రవారం రోజున హైదరాబాద్ పట్టణంలోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం చేతుల మీదుగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్న సానాది సాయిబాబ. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు సానాది సాయిబాబ మాట్లాడుతూ... రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేస్తానని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అంతవరకు పోరాడుతామని, అంతిమంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాల వారికి పొందుపరిచినటువంటి హక్కుల సాధనకై నా నిరంతర పోరాటం ఉంటుందని తెలిపారు. నన్ను నమ్మి నాకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్,రాష్ట్ర యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఇంచార్జీ వనం రమేష్,దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బయ్యారం రాజన్న, తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం.




## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద.

మంచిర్యాల బ్యూరో ఆగస్టు 22, పల్లె వెలుగు: రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి జిల్లాలోని కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో సి. సి. రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలించి కొల్లూరు గ్రామంలో పనుల జాతరలో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ చేశారు. సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ..... ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కరకట్టలు నుంచి వరదలను నియంత్రించి, బ్యాక్ వాటర్ రాకుండా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే దెబ్బతిన్న పంట పొలాలను గుర్తించి సర్వే చేయాలని, ఒక ఎంక్వయిరీ కమిషన్ ఏర్పాటు చేసి విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో 20 లక్షల రూపాయల వ్యయంతో పంచాయితీ కార్యాలయాలు, 12 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మండలం సుందరశాల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 2 కోట్ల రూపాయలు మంజూరు చేసి డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నిషా?తులైన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఆర్. ఓ. ప్లాంట్ల ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారని, ఉపాధ్యాయులు పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. లంబడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు 8 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించడం జరిగిందని, 20 లక్షల రూపాయల నిధులతో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో సోలార్ హైమాస్ లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ప్రతి ఇంటికి త్రాగు నీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కార్యచరణ ప్రకారం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో పనుల జాతరలో భాగంగా 50 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాలను కలుపుతూ సి.సి. రోడ్లు, మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఉపాధి హామీ పథకం క్రింద అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి నిర్మాణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో భాగంగా జిల్లాలో 25 శాతం పనులు పూర్తి అయ్యాయని, లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించుకోవాలని, నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల మంజూరు వేగంగా జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల రాని అర్హత కలిగిన లబ్ధిదారులు ఆందోళన పడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు అందించే వైద్య సేవలను 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం పెంచడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం జరిగిందని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. దాదాపు 10 సంవత్సరాల పాటు రేషన్ కార్డు లేకుండా ఎంతో మంది నిరుపేదలు ఇబ్బందులు పడ్డారని, ప్రభుత్వం జిల్లాలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు జారీ చేసి వారి సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా ద్వారా వానాకాలం పంట పెట్టుబడి సహాయాన్ని ముందుగానే రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జైపూర్ మండల కేంద్రంలో 3 లక్షల రూపాయల నిధులతో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేసి, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవరణలో మొక్కలు నాటారు. భీమారం మండల కేంద్రంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.



## కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 22, పల్లె వెలుగు మంచిర్యాల జిల్లాలో పనుల జాతర ఉత్సాహంగా కొనసాగుతోంది. అభివృద్ధి పనుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కట్టుబాటును మరోసారి ప్రతిబింబించేలా, రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...... భీమారం మండల కేంద్రంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామ చిన్నారుల భవిష్యత్తు కోసం విద్య, పోషణ, ఆరోగ్యం అన్నీ ఒకే చోట లభించేలా అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటవుతున్నాయని మంత్రి తెలిపారు. ఇదే కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబం ఇందిరమ్మ ఇల్లు కోసం విజ్ఞప్తి చేయగా, మంత్రి వెంటనే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు త్వరితంగా ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు."కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి, ప్రతి అర్హుడికి గృహం కల్పించడమే లక్ష్యం. ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం" అని మంత్రి వివేక్ స్పష్టం చేశారు.అనంతరం జైపూర్ మండలంలో నిర్వహించిన పనుల జాతరలో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. రహదారులు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, ఇండ్ల నిర్మాణం వంటి పనులు సమానంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు."కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పక నెరవేరుస్తుంది. ప్రభుత్వం ఎప్పుడు రైతు పక్షపాతి, పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు, యువత కోసం ఉద్యోగాలు %--% ఇవన్నీ కాంగ్రెస్ పాలనలోనే సాధ్యం. ప్రతి గ్రామం వెలుగుతో, ప్రతి కుటుంబం సంతోషంతో నిండిపోవడమే మన లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## కలుషితమైన నీరు తాగిన యుఆర్ఎస్ హాస్టల్ విద్యార్థులకు విరోచనాలు..

### హాస్పటల్లో చికిత్స పొందుతున్న 11 మంది విద్యార్థులూ..

### విద్యార్థులను పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్



భూపాలపల్లి ఆగస్టు 22 పల్లె వెలుగు ప్రతినిధి: జిల్లా కేంద్రంలో ఉన్న యుఆర్ఎస్ అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్లో ఉదయం అల్పాహారం చేసే సమయంలో కలుషితమైన నీరు తాగి 11 మంది విద్యార్థులకు కడుపునొప్పి,వాంతులు కావడంతో విద్యార్థులను స్థానికంగా ఉన్న వంద పడకల హాస్పటల్లో చేర్పించి చికిత్స చేయిస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ తెలియజేశారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు హాస్టళ్లపై పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జిల్లాలో పునరావృతం అవుతున్నాయని.. యుఆర్ఎస్ హాస్టల్ కి ఇప్పటివరకు సొంత భవనం లేకపోవడం, అద్దె భవనాల్లో హాస్టల్లో కొనసాగుతుంది, స్థానిక కలెక్టర్ చొరవ తీసుకొని విద్యార్థులకు సొంత భవనం నిర్మించాలని, యుఆర్ఎస్ వార్డెన్ సస్పెండ్ చేయాలని నేరెళ్ల జోసెఫ్ తెలియజేశారు.... గతంలో ఎన్నోసార్లు అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన ఆహారం అందించడం లేదని ఎప్పుడు చూసినా కూడా పరిశుభ్రత లేని వాతావరణంలో విద్యార్థులకు ఆహార సదుపాయం పెట్టడం మూలాన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని అంతేకాకుండా విద్యార్థుల యొక్క పరిశుభ్రతపై స్కూలుకు సంబంధించిన ఉపాధ్యాయుల పర్యవేక్షణ లేని మూలాన, ఇటువంటి పరిస్థితి వచ్చిందని,, ఈ నెలలోనే మొగుళ్ళపల్లి మండలంలో ఘటన మరువక ముందే విద్యార్థులు ఇటువంటి పరిస్థితికి రావడం శోచనీయమన్నారు.. అయినా కూడా ఇక్కడున్న జిల్లా యంత్రాంగం జాగ్రత్తలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.

## సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్

### ఆర్గానిక్ హెల్త్ కిట్స్



పల్లె వెలుగు దినపత్రిక ఆమనగల్ మండలం, మేడిగడ్డ తండాలో విజయవంతంగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన అనంతరం... "గ్రామ ప్రజల ఆరోగ్యం %e% మారుతున్న జీవన విధానాలు ద దృష్టిలో ఉంచుకొని"ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు %e సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్ మేడిగడ్డ గ్రామస్తులకు పంపిణీ చేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు...ఈ కార్యక్రమంలో.. మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్ నాయక్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి.

### కన్విక్షన్ శాతం పెంచాలి.

### గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి.

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 22, పల్లె వెలుగు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈరోజు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్, జూలై నెల నేరాల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన డీసీపీలు, అదనపు డీసీపీ అడ్మిన్, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.మొదటగా ప్రతి పోలీస్ స్టేషన్ వారీగా పెండింగ్ కేసుల స్థితిగతులు, అరెస్టులు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ల ప్రగతి వంటి అంశాలను సమీక్షించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులపై అధికారులు చేపట్టిన చర్యలను సమీక్షించారు.అనంతరం సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ...పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ముఖ్యంగా మహిళలపై నేరాల్లో పారదర్శకమైన దర్యాప్తు చేసి కోర్టులో శిక్షలు పడేలా బలమైన సాక్ష్యాలను సమర్పించాలని ఆదేశించారు.మిస్సింగ్ కేసుల విషయంలో అధికారులు మరింత వేగంగా స్పందించాలని సూచించారు.ప్రాపర్టీ కేసుల్లో రికవరీ శాతం పెంచాలని, పునరావృత నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో సమన్వయం చేసుకుని, ప్రమాద ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పోలీస్ సిబ్బందిలో కూడా అవగాహన పెంచాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరాపై ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని ఆదేశించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా విగ్రహాల ప్రతిష్టాపన నిర్వాహకులతో ముందస్తు సమావేశాలు నిర్వహించాలని, డీజేలకు అనుమతి లేదని, మండపాల వద్ద పాయింట్ పుస్తకాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు.2025 సంవత్సరంలో ఇప్పటి వరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణలో భాగంగా,పెద్దపల్లి జోన్: 34 కేసుల్లో 98 మంది అరెస్ట్, 157.102 కిలోల గంజాయి సీజ్, విలువ రూ.77,63,420/-మంచిర్యాల జోన్: 34 కేసుల్లో 98 మంది అరెస్ట్, 34.541 కిలోల గంజాయి సీజ్, విలువ రూ.16,69,675/ఈ విజయానికి కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్, ఎస్ఐలు సంధ్య రాణి, వెంకట్ స్వామి, తిరుపతి, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు, హోం గార్డ్‌కు సీపీ నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన శాఖాపరమైన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు. "పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండం పోలీస్ కమిషనరేట్ కీర్తి ఆధారపడి ఉంటుంది" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోమంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపీఎస్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, సీఐలు, ఎస్ఐలు, వివిధ వింగ్స్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.









# బాడీ బిల్డర్ పోటీలు

## ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు డెక్కన్ అప్రైజిమ్, జే ఆచార్య

రాజేంద్రనగర్ ఆగస్టు 22 ( పల్లె వెలుగు ప్రతినిధి): అతిపెద్ద సహజ శరీర ద ృఢత్వ పోటీలు ఈనెల 23, 24వ తేదీలల రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహించనున్నట్లు ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజిం నిర్వాహకులు జే ఆచార్య తెలిపారు. శంషాబాద్ ఎస్ ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో నాలుగు వందల మందికి పైగా అథ్లెట్లు దేశ, విదేశాల నుంచి హాజరు కానున్నారని చెప్పారు. ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్‌కు వెల్‌వర్స్‌డ్ ప్రెజెంటింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నేచరల్ ఫిట్‌నెస్‌కు మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. వివిధ వయసు విభాగాలు, కేటగిరీలలో.. బాడీబిల్డింగ్, ఫిట్‌ఫ్యాషన్, ఫిట్‌నెస్ మోడలింగ్, ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్‌లలో పోటీలు కలవన్నారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచురల్ ఫిట్‌నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. విభిన్న కేటగిరీ పోటీలలో మెన్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్, బాడీబిల్డింగ్, మహిళల కోసం బికినీ, ఫిగర్, ఫిట్‌నెస్ మోడల్, స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయన్నారు. వీటికి తోడు ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్, ఫిట్‌ఫ్యాషన్ వంటి ప్రజాదరణ పొందిన విభాగాల్లోనూ ఫిట్‌నెస్, గ్లామర్ కలయికతో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ వేదికపై ఐసీఎన్ ప్రోస్, అంతర్జాతీయ ఛాంపియన్లు, ఫిట్‌నెస్ ఐకాన్లు, లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, స్టార్ అథ్లెట్లతో పాటు అభ్యాసక అథ్లెట్లు కూడా గ్లోబల్ స్థాయిలో తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఐసీఎన్ సర్టిఫైడ్ అంతర్జాతీయ జడ్జీలు కఠినమైన యాంటీ-డోపింగ్ ప్రోటోకాళ్ళు అమలు చేయనున్నారని తెలిపారు. ఈ ఈవెంట్‌ను అత్యాధునిక ఎల్‌ఈడీ స్టేజ్7 ప్రొడక్షన్ ద్వారా గ్లోబల్ స్థాయిలోని నేచరల్ ఫిట్‌నెస్ అభిమానులకు ప్రదర్శించనున్నామని తెలిపారు. ఇది అథ్లెట్లకు, ప్రేక్షకులకు అదుతేమైన అనుభూతిని అందిస్తుందన్నారు. మూడు రోజుల ఈ ఈవెంట్‌లో 22వ తేదీన 400 మందికి పైగా అథ్లెట్ల రిజిస్ట్రేషన్, మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరుగుతుందన్నారు. 23, 24 తేదీల్లో ప్రధాన పోటీలు జరుగుతాయని తెలిపారు. వివిధ విభాగాలలో గెలుపొందిన వారిని సత్కరించనున్నామని తెలిపారు. ఈ పోటీలకు ఐసీఎన్ ఇండియా ఛానెల్స్ ద్వారా రిజిస్టర్ చేసిన నేచరల్ అథ్లెట్లకే అనుమతి ఉందన్నారు. అర్హత పొందడానికి అథ్లెట్లు ఐసీఎన్ యాంటీ-డోపింగ్ నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో వేసే ఆఫ్-సీజన్ టెస్టులు, ఇన్-సీజన్ ఈవెంట్ టెస్టింగ్ తప్పనిసరిగా ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఐసీఎన్ ఇండియా హెడ్ జడ్జి జోయ్ కాంట్లిన్, వెల్‌వర్స్‌డ్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య సేథ్ పాల్గొన్నారు. ఐసీఎన్ గురించి ఐసీఎన్ (ఐ కాంపిట్ నేచరల్)ను 1991లో ఆస్ట్రేలియాలో వేన్ మెక్‌డొనాల్డ్ స్థాపించారు. మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్, బాడీబిల్డింగ్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద ఫెడరేషన్. ఇది ప్రస్తుతం 90కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. 30,000 మందికి పైగా అథ్లెట్ల సమాజాన్ని కలిగి ఉంది. 'మాదకద్రవ్య రహిత పోటీలకు అంకితం' అనే నినాదంతో ఐసీఎన్ ఫిట్‌నెస్ మోడలింగ్, బాడీబిల్డింగ్‌లో న్యాయం, నిజాయితీ, అవకాశాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఐసీఎన్ ఇండియా గురించిఐసీఎన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివ ృద్ధి చెందుతున్న నేచరల్ ఫిట్‌నెస్ ఫెడరేషన్‌లలో ఒకటి. ఇది ప్రస్తుతం బెంగళూరు, గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్ తదితర పట్టణాల్లో విస్తరించుకుంటోంది. ఫిట్‌నెస్ సంస్కృతిని మరింత విస్తృతంగా అందుబాటులోకి తేవడానికి మామ్స్ డివిజన్ వంటి ప్రత్యేక విభాగాలను ప్రవేశపెట్టింది. త్వరలోనే పిల్లల పోటీలు (కిడ్స్ కాంపిటిషన్స్) కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. టైటిల్ స్పాన్సర్ వెల్‌వర్స్‌డ్ గురించి భారతదేశంలో అగ్రగామి హెల్త్ అండ్ వెల్‌నెస్ బ్రాండ్ వెల్‌వర్స్‌డ్. ఇది మాదకద్రవ్య రహిత క్రీడలకు మద్దతు ఇస్తూ.. ఐసీఎన్ తో భాగస్వామ్యంగా ఉంది. అథ్లెట్లకు వేదికపై, వేదిక వెలుపల మెరుగైన అనుభవాన్ని అందించడమే కాక తన 'మానవ సామర్థ్యాన్ని గరిష్ట స్థాయికి చేర్చడం' అనే లక్ష్యానికి అనుగుణంగా ఈ భాగస్వామ్యం కొనసాగుతోంది.

# శ్రీశైలం దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతములు







## ధర్మప్రచారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ఆగస్టు 22 (పల్లె వెలుగు సామూహిక వరలక్ష్మీవ్రతంలో ప్రత్యేకంగా చెంచు గిరిజనులకు అవకాశం. వ్రతంలో పాల్గొన్ని 650 మంది చెంచు గిరిజనులు సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మొత్తం 1600 మందికి పైగా భక్తులు వ్రతంలో పాల్గొన్న వారందరికి చీర రవిక వస్త్రములు , అందజేత వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్న ప్రసాదాలు ఏర్పాటు ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం శ్రావణ అయిదవ శుక్రవారమైన ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించింది. గత శ్రావణ మూడవ శుక్రవారం 0608.2025) రోజుని కూడా ఈ సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించబడ్డాయి. ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కళ్యాణమండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు జరిపించబడిన ఈ సామూహిక వరలక్ష్మీ ప్రాణాలకు చెంచు గిరిజన భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. నంద్యాల, ప్రకాశం, పన్నాడు జిల్లాలోని పలు చెంచు గూడాలకు చెందిన 60 మంది చెంచు భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు. అదేవిధంగా దాదాపు 950 పైగా ఇతరులు కూడా ఈ వ్రతాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ సామూహిక ప్రతినిర్వహణలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీయం. శ్రీనివాసరావు డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్, రమణమ్మ ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, ప్రజాసంబంధాల అధికారి టి శ్రీనివాసరావు, పలువురు పర్యవేక్షకులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే స్థానిక ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శ్రీ కె. వెంకట శివప్రసాద్, ఐ.టి.డి.ఏ. అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.పి. నాయక్. పలువురు ఐటిడిఏ సిబ్బంది కూడా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. కాగా ఈ సామూహిక ఉచిత వ్రతాలలో మొత్తం 1500 మందికిపైగా భక్తులు వరలక్ష్మీ వ్రతాన్ని అనిపించుకున్నారు. నాగా నంద్యాల, ప్రకాశం, పల్నాడు జిల్లాలలో దాదాపు 90 గూడెముల నుంచి సుమారు 650 నుంచి చెంచు భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ వ్రతాలకు కావలసి పూజాద్రవ్యాలనున్నంటినీ దేవస్థానమే సమకూర్చింది. ప్రతికార్యక్రమంలో పాల్గొనే ప్రతీ ముత్తైదువుల కోసం వేరు వేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రకంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమకంగా ఆవాహన వేయడం జరిగింది. తరువాత శ్రీమూర్తవిధానం ప్రతికల్ప పూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఆలయ అర్చకులు ప్రతికథను పంచి ప్రతిమహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు. వివరగా నీరాజన మంత్రపుష్పాలను అవి ప్రతినిమాస్తి చేయబడింది. వ్రతాన్ని జరిపించుతున్న వారందరికీ, ర దనికవిస్త్రం, పూలు, గాజులు, కంకణాలు, వ ృక్షప్రసాదంగా తులసి, ఉసిరి మొక్కలు, పుస్తక ప్రసాదంగా శ్రీశైలప్రభ మాసపత్రిక, మూడు రకాల ప్రసాదాలు అందజేయబడ్డాయి. ప్రతానంతరం భక్తులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామిఅమ్మవార్తదర్శనం కల్పించబడింది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర? భవరం నందు ధరులందరికీ అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మన వైదికసంప్రదాయంలో శ్రావణ మాసాన వరలక్ష్మీవ్రతాన్ని ఆదిరించడం సంప్రదాయంగా దిస్తున్నదని అన్నారు. ఈ శ్రావణమాసం సర్వదేవతా ప్రీతికరంగా చెప్పబడుతోందన్నారు. ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం ఈ వరలక్ష్మీవ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సామూహిక వరలక్ష్మీ ప్రశంలో గిరిజన చెందు సోదరీమణులకు అవకాశం కల్పించామన్నారు. చెందు ముత్తైరువులను ఎంపిక చేయడంలో ఐటిడిఏ అధికారులు మరియు వారి సిబ్బంది ఎంతగానో సహకరించారన్నారు. ఈ సందరరేగా ఐ.టి.డి.ఎ అధికారులకు ధర్యవాదములు తెలియజేశారు కాగా చెంచుల సంస్క ృతి సంప్రదాయాలలో శ్రీశైలమహాక్ష్మేణానికి ఎంతో ప్రత్యేకస్థానం ఉందన్నారు. సంచులు ముల్లికార్జునస్వామివారిని తమ అల్లునిగా, భ్రమరాంబాదేవి అమ్మవారిని తమ కూతురిగా భావిస్తారన్నారు. ఈ సామూహిక ప్రతి కార్యక్రమములో అధికసంఖ్యలో భక్తులు పాల్గొనడం ఎంతో హర్పించదగ్గ. విషయమన్నారు. జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారు మహాశక్తి స్వరూపిణీ శ్రీభ్రమరాంబాదేవివారు స్వయంవ్యక్తంగా వెలసిన శ్రీశైలమహాక్షేత్రంలో వరలక్ష్మీవ్రతాన్ని జరిపించుకునే వారందరు కూడా ఎంతో అద ృష్టవంతులన్నారు. అందరికీ శ్రేయస్సు కలుగుతుందన్నారు







# రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయి

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ కడప,చీఫ్ బ్యూరో ఆగస్టు22: పల్లె వెలుగు జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయనీ,రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో యూరియా లభ్యతపై జాయింట్ కలెక్టర్ అదితీ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. రైతులకు ఎరువులు అవసరమైన మేర స్టోరేజీ అందుబాటులో ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిమాండ్ ఆధారంగా ఎరువులు ఆర్ ఎస్ కే ల ద్వారా అందజేస్తామని తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు ఆర్ ఎస్ కే లలో 3700 టన్నుల ఎరువులు అందుబాటు లో ఉన్నాయని రైతులు వినియోగించు కోవాలన్నారు.ప్రవేట్ ఎరువుల డీలర్స్ నిబంధనల ప్రకారం మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. బల్క్‌స్టాక్ పెట్టుకుని క ృత్రిమ కొరత స ృష్టిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. డీలర్స్ రైతుల డిమాండ్ ను ఆసరాగా చేసుకుని అనవసరమైన వేరే ఉత్పత్తులను, పోషకాలను లింక్ చేసి అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకొని,వారి లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే అక్రమ ఎరువుల నిలువలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆగస్టు నెలలో 15 రోజులు ముందుగానే కేసి కెనాల్ బెల్ట్ లో సాగు మొదలైందని రైతులందరికీ అవసరం మేరకు యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని తెలిపారు ఆర్ఎస్కే లలో ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా యూరియా కొత్త ఏర్పడితే 24 గంటల్లో దగ్గర ఉన్న ఆర్ఎస్కే ద్వారా అందజేస్తామని తెలిపారు. ఒక ఎకరాకు ఒక యూరియా బస్తా సరిపోతుందని రైతులు ఆందోళన చెందకుండా అవసరం మేరకు వినియోగించాలని తెలిపారు.

అక్రమ యూరియా నిల్వలు ,వాడకం జరిగితే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రేపటి నుంచి విజిలెన్స్ ఎనోర్స్మెంట్ ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులు మార్పి ధర కంటే రైతులకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి చంద్రా నాయక్, విజిలెన్స్ ఎనోర్స్మెంట్ అధికారి శ్రీనివాసరావు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటానికి అవమానం

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నర్సింలు



పల్లె వెలుగు ఆగస్టు/22/ నాగల్ గిద్ద మండల్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రిన్సిపల్ కార్యాలయంలో నుంచి తొలగించిన మండల పరిధిలోని మోర్గి మోడల్ కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నరసింహులు తో పాటు నాయకులు మైపాల్ లు శుక్రవారం డిమాండ్ చేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కార్యాలయంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఇటీవల ప్రిన్సిపాల్ సువర? తొలగించి స్టోర్ రూమ్ లో పెట్టడం ఏంటని వారు ప్రశ్నించారు దీంతో పాటు అక్కడ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న దళితుల పట్ల ఆమె నిర్లక్ష్యంగా వహిస్తున్నారన్నారు వెంటనే ఆమె పైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు లేని ఎడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు..

# అచ్చంపేటలో గణేశ్ ఉత్సవాల ఏర్పాట్లపై పోలీసుల సమీక్ష సమావేశం



గణపతి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ నాగరాజు ఆధ్వర్యంలో అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల ఆర్గనైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ,ప్రతీ గణపతి విగ్రహం ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మండపాల్లో కనీసం ఒకరు లేదా ఇద్దరు నిర్వాహకులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎస్ఐ, మున్సిపాలిటీరెవెన్యూ, ఎలక్ట్రిసిటీ,ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు. గణపతి ఉత్సవాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అన్ని విధాలుగా ప్రజలతో పాటు ఉంటారని తెలిపారు.

# బజరంగ్ ప్రసాద్ గోయల్ పార్థివ దేహానికి నివాళులు.

కేసముద్రం, ఆగస్ట్ 22పల్లె వెలుగు):కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన బజరంగ్ ప్రసాద్ గోయల్ అనారోగ్యంతో మ ృతిచెందగా శుక్రవారం హైదరాబాద్ అత్తాపూర్ లోని ప్రసాద్ గోయల్ పార్థివదేహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదళ్ల యాదవ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకు వీరు నాయక్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ అయ్యింది రాహుల్ గాంధీ

## -మోడీపై ఈసీపై అణుబాంబు వేశారు.

మంత్రాలయం ఆగష్టు22)(పల్లె వెలుగు ప్రతినిధి) ఆధారాలతో సహా నిరూపించిన రాహుల్ గాంధీ చెప్పిన దాంట్లో కాదనలేని పలు సత్యాలు కనిపిస్తున్నాయి. మోదీ కల్పిత సభపై నీలినీడలు కమ్ముకున్నాయి. మోదీని గుడ్డిగా సమర్థించే వారు ఏమంటారో...? ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ప్రతి రాష్ట్రంలోనూ 0.2 నుంచి 0.8% దాకా ఎక్కువ ఓట్లు ఎన్నికల అధికారులే ముద్రించడం జరిగింది దీనికి బాధ్యత వహించాల్సింది శ్రీరాజీవ్ కుమార్ గారే ఇది స్పష్టంగా ఒకటి వందసార్లు అనేక ఆర్టికల్స్ లో ప్రజా యాప్లో గాని, డైలీ హంట్ లో గాని, పోరా లో, గాని చాలా వాటిలో మేము ప్రపంచ మీడియాలో కూడా తెలియ జేయడం జరిగింది. పట్టుబట్టి ఆయన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఎన్నికలు జరుపు తాను అన్నప్పుడే మనం ఆలోచన చేయాలి బీహార్లో కూడా ఎలా జరుపుతాను. హర్యానాలో కూడా ఇలాగే జరుపుతా. అన్నప్పుడు మనం ఇంకా ఇష్టంగా ఆలోచన చేయాలి ఎందుకు అంటే ఇక్కడ ఇలా తప్పు తడకల్లో ఓటర్ లిస్ట్ ప్రిపేర్ చేశారు దానికోసం అనే ఆయన తగిన విధంగా పేపర్ బ్యాలెట్ ద్వారా అయితే కష్టమని పేపర్ వేస్ట్ అవుతుందని ఇలా చెప్పడం ప్రజలకు ప్రతిపక్షాలకు చెవిలో పూలు పెట్టి ఆయన బిజెపికి అండగా నిలబడటం జరిగింది. నేడు సుప్రీంకోర్టుకు సమాధానం ఇవ్వలేని పరిస్థితిలో ఎన్నికల అధికారం ఉన్నదంటే ఇలాంటి ఎన్నికల కమిషన్ ని మనం ఏం చేయాలి అరుణ్ గోయల్ ఎందుకు రాజీనామా చేశాడు చతిస్గడ్ రాజస్థాన్ ఎన్నికల అప్పుడే ఈఅవకతవకలు జరిగాయి వాటి సీఎంలను కూడా అప్పటికప్పుడే సిట్ అండ్ స్టాండ్ అనేటువంటి వాళ్లను నియమించడం జరిగింది బిజెపిలో ఎక్కువ అనుభవం ఉన్నటువంటి వారిని వదిలేసిగత ముఖ్య మంత్రులు వదిలేసి మధ్యప్రదేశ్లో కూడా మోహన్ యాదవ్ 50 లక్షల ఎకరాల భూమిని ఇతరులకు అమ్మేశాడు తన ఆలోచనలకు అలాంటి దొంగను తీసుకొచ్చి ముఖ్యమంత్రిగా పెట్టాడు ఇప్పుడు ఒక నెలలో జైలు నుంచి బయటకు రాకుండా పోతే సీఎం గాని పీఎం గాని జైలుకు వెళ్తే వాళ్లకు పదవులు పోతాయని కొత్త నాటకాన్ని డ్రామా తెరపైకి తీసుకొని రావడం జరిగింది.బిజేపీ దేశానికి చేసిందేమీ లేకపోయినా మొత్తం ముసుగులో దేశాన్ని నాశనం చేశారు

# అలనాటి రాజులకాలంలో యుద్ధతంత్రాలు,

## -కోటలలో రక్షణ ఏర్పాట్లు ఎలాఉండేవో తెలుసా..?

మంత్రాలయం ఆగష్టు22 పల్లె వెలుగు (ప్రతినిధి) ఈనాటికీ, ఆనాటినిర్మాణ కౌశలం,నైపుణ్యం,సాంకేతిక పరిజ్ఞానం అదుతేం. వెయ్యేళ్ల నాటి చంద్రగిరి కోటలోకి దారితీసే మార్గాలే , యుద్ధ నైపుణ్యంతో రూపొందించినవి. మొట్టమొదట కోటలోకి దారితీసేమార్గంలో రాతికట్టడం చుటూ పెద్ద అగడ్త ఉండేది. ఇప్పటికీ దాని ఆనవాళ్లు కనిపిస్తుంటాయి. ఆతరువాత రాజులను, రాజ్యాన్నీ కాపాడే దైవంగా కొలిచే ఆంజనేయ స్వామి ఆలయం ఉంటుంది. ఇది కోటకు దారితీసే మలుపుల్లో, రాతితో నిర్మించిన దుర్భేధ్యమైన మలుపుల మొదట్లోనే ఉంటుంది. ఈఆలయం నుంచే కోటలోకి దారి మొదలవుతుంది. అతిపెద్ద కొండరాళ్లతో ఇటు మూడు మలుపులు , అటు మూడు మలుపుల్లో ఈప్రవేశ మార్గం విరమించారు. ఈ మార్గాల్లో మలుపులు ఎందుకు ఏర్పాటు చేశారో తెలుసా..? శత్రువులు కోటలోకి చొరబడే సమయంలో మలుపుల్లో పొంచి వారిమీద దాడులు చేసే అవకాశం కోసమే ఈఏర్పాటు జరిగింది. గుర్రాలైనా, ఏనుగు లైనా మలుపులు వద్ద వేగం తగ్గించుకోవలసిందే. అలాంటి సమయాల్లోనే శత్రువులపైకి దాడులు సులభంగా చేయవచ్చు. ఈఉద్దేశంతోనే కోటకుదారితీసే మార్గంలో ఇలాంటి మలుపులతో దారి ఏర్పాటు చేస్తారు. దానిచుట్టూ అతిపెద్దబండరాళ్ళతో 12 అడుగుల ఎత్తులో, ఐదు అడుగులమందంతో రాతిగోడ నిర్మించారు. ఈగోడ నిర్మాణం జరిగి ఇప్పటికి వెయ్యేళ్ళు. అయినా చెక్కుచెదరకుండా ఉంది. రాయిమీద రాయి పెట్టారు.అంతే అయితే ఆరాళ్లను లాకింగ్ సిస్టంలో పెట్టడంతో ఇప్పటికీ ఒక్క సెంటీమీటర్ కూడావాలలేదు.. అదీ పురాతనకాలంలో విశ్వకర్మల మేధస్సు. నేటికీ అర్థంకాని నిర్మాణ రహస్యం.

# హరిత విప్లవానికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వెంగళరావు నాంది

మంత్రాలయం ఆగష్టు21 పల్లె వెలుగు (ప్రతినిధి) వెంగలరావు ముఖ్యమంత్రి అయ్యేనాటికే ఆంధ్రప్రదేశ్‌లో హరిత విప్లవం విజయవంతం అయ్యింది. దానిని వేగవంతం చేయడానికి రాష్ట్రంలోమరింత ఆయకట్టుకు నీరందించాలి. ఈ క్రమంలో సాగర్ ఎడమ కాలువ, సాగర్ కుడి కాలువ పనులు చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు విడుదల చేశారు. సోమశిలకు శంకుస్థాపన చేసి మొదటి దశ పూర్తిచేశారు. సౌదీ అరేబియా నుంచి విదేశీ రుణాన్ని మంజూరు చేసుకుని వచ్చి శ్రీశైలం కాఫర్‌డ్యామ్ నిర్మాణం పూర్తిచేశారు. ఇక మధ్య తరహా ప్రాజెక్టుల్లో సంజీవయ్య సాగర్, సుబ్బరాయసాగర్, మైలవరం ప్రాజెక్టు, చెయ్యేరు, పెద్దేరు, క ృష?సాగర్ మొదలైనవాటికి డబ్బులు మంజూరుచేశారు. వీటిలో చాలావరకూ పూర్తి అయ్యాయి.విద్యుత్తు పరంగా రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తిని భారీగా పెంచారు. ఈయన హయాంలోనే రామగుండంలో విద్యుత్ కేంద్రం ఏర్పాటైంది. ఇందుకోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆనాటి ప్రధాని ఇందిరను, సంబంధిత కమిటీని ఒప్పించారు. విజయవాడ థర్మల్ స్టేషన్, పాల్వంచ థర్మల్ స్టేషన్, లోయర్ సీలేరు విద్యుత్తు కేంద్రం వంటివన్నీ ఆయన హయాంలో ఒక్క ఏడాదిలో పూర్తయ్యాయి. భద్రాచలంలో ఐటీసీ వారి పేపర్ బోర్డ్స్ పరిశ్రమ రావడంలో జలగం వెంగళరావు గారి చొరవ చాలానే ఉంది. ఐటీసీ సంస్థ అధినేతనే ఆశ్చర్యపరుస్తూ ఒక్క 24 గంటల వ్యవధిలో వారికి అవసరమైన అనుమతులన్నీ నాటి ఖమ్మం కలెక్టర్ పీవీఆర్కే ప్రసాద్ ఇచ్చిన సంఘటన, దానికి వెంగళరావు గారిచ్చిన ధైర్యం పీవీఆర్కే గారి అసలేం జరిగిందంటే పుస్తకంలో ఉంటుంది. రాయలసీమ పేపర్ మిల్స్, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు, అణువిద్యుత్ కేంద్రం, హైదరాబాదులో రకరకాల కేంద్రప్రభుత్వ రంగసంస్థలు ఏర్పాటుకావడం వెనుక వెంగళరావు గారి క ృషి అపారం. కొల్లేరు వంటి ప్రాంతాల అభివ ృద్ధికి, ఖమ్మం అభివ ృద్ధికి ఈయన కాలంలో గట్టి క ృషి జరిగింది. ఆయన పరిపాలనా కాలంలో తన స్వంత జిల్లాయైన ఖమ్మం ప్రత్యేకించి అభివ ృద్ధి చేసుకున్నారన్నది ఒక పెద్ద ఆరోపణగా చెప్తారు. వెంగళరావు కూడా తన ఆత్మకథలో అన్ని జిల్లాలకూ చేస్తున్నట్టే ఖమ్మానికి చేశాను అని ఒక వివరణలాగా రాసుకువచ్చారు. అయితే, అటవీ ప్రాంతం ఎక్కువగా ఉండి, భారీ ఎత్తున గిరిజన జనాభాతో ఉన్న జిల్లా ఉమ్మడి ఖమ్మం. రాష్ట్రానికి సహజ వనరులతో బోలెడు సేవ చేసినట్టు చెప్పాలి. అయినా, ఎప్పుడూ అభివ ృద్ధిలో వెనుకంజే. అలాంటి తన జిల్లాకు పట్టుబట్టి చేసుకోవడం ఏమీ తప్పు కాదు సరికదా చాలా మంచి సంగతి. ఇలాంటి పెద్ద ఎత్తున కార్యక్రమాలు సాధించుకోవడానికి బోలెడంత డబ్బు అవసరం. ఇది కూడా ఆయన రకరకాల కేంద్ర పథకాల కింద జాగ్రత్తగా పనిచేసి ఆమోదింపజేసుకుని తెప్పించుకున్నారు. అంతకు ముందున్న ప్రభుత్వాలు ఐదేళ్ళకు ఎంత ప్రణాళికా వ్యయాన్ని కేంద్రం నుంచి తెచ్చుకున్నారో, వెంగళరావు గారి కాలంలో ఒకే ఏడాది అంతకు మించిన డబ్బును ఆమోదింపజేసుకున్నారు. అలానే, ఆనాడు పెట్రోల్ ద్వారా ఎంతగానోసంపాదించు కుంటున్న సౌదీ అరేబియా ప్రభుత్వాన్ని మెప్పించి అంతర్జాతీయ రుణాన్ని కూడా రాష్ట్రానికి తెప్పించారు. ఆయన ముఖ్యమంత్రి పదవి తీసుకొన్ని రోజు రాష్ట్రం రూ.10 కోట్ల ఓవర్ డ్రాఫ్ట్‌లో వుంది. నేను దిగిపోయే రోజున రిజర్వ్ బ్యాంకుకు ఒక్క రూపాయి ఓవర్ డ్రాఫ్ట్ లేకపోగా, నాపరిపాలనలో ఎప్పుడూ ఓవర్ డ్రాఫ్టులు తీసికోలేదు. కాగా రూ.1500 కోట్ల నిలవతో నాతరువాత వచ్చిన ముఖ్యమంత్రికి పరిపాలనను అప్పగించడం జరిగింది. అని వెంగళరావు గారు తన ఆత్మకథలో రాసుకున్నారు. ఇదంతా సాధించడానికి అవసరమైన సమర్థులైన అధికారులను ఆయన ఏరికోరి తెచ్చు కున్నారు. తెచ్చుకున్న అధికారులకు స్వేఛనీచ్చి, వారు మనసుపెట్టి పనిచేస్తూంటే సాధ్యమైనంత సాయం చేశారు. ఉదాహరణకు ఖమ్మం జిల్లా కలెక్టరుగా పీవీఆర్కే ప్రసాద్‌ను ప్రత్యేకించి రప్పించుకుని, స్వంత జిల్లాలో స్వంత మనుషుల నుంచి ఎన్నో రాజకీయ ఒత్తిడులు వచ్చినా వారందరినీ పక్కన పెట్టి పనిచేయించుకోవడం అసలేం జరిగిందంటే పుస్తకంలో చదవవచ్చు. అట్లానే, రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పాదన గణనీయంగా పెంచాలని భావించినప్పుడు అప్పుడు మధ్యప్రదేశ్ విద్యుత్ సంస్థ అధ్యక్షునిగా పనిచేసి, కేంద్రంలో బాధ్యతలు నెరవేరుస్తున్న నార్ల తాతారావు గారనే సమర్థుడిని తీసుకువచ్చారు. ఇందుకోసం ఆనాటి కేంద్రమంత్రి కె.సి.పంత్ గారిని బ్రతిమాలి ఒప్పించు కున్నారు. ఖమ్మం జిల్లాలో సింగరేణి కాలరీస్ ఉండేది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వాహకత్వం ఉంది. ఆ సంస్థను అభివ ృద్ధి పథంలో నడపాలని ఆలోచించి సీనియర్ ఐఏఎస్ అధికారి బి.యన్.రామన్ గారిని ఆహ్వానించి ఛైర్మన్-ఎండిగా నియమించారు. ఇవి కేవలం చిన్న చిన్న ఉదాహరణలు మాత్రమే. ఇలా ఎందరినో తగిన పదవుల్లో నియమించి, సవ్యమైన అధికారాలిచ్చి రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేశారు. అయితే ఇక్కడ ఒక ముఖ్యమైన సంగతి చెప్పక పోతే తప్పు అవుతుంది. జలగం వెంగళరావు గారు 1974 డిసెంబరు నుంచి 1978



మార్చి వరకు దాదాపు నాలుగున్నర సంవత్సరాలు పనిచేశారు. ఇందులో దాదాపు రెండేళ్ళు (ఖచ్చితంగా చెప్పాలంటే 21 నెలలు) భారతదేశంలో ఎమర్జెన్సీ పెట్టారు. ఇందిరా గాంధీ సర్వాధికారాలు చెలాయించడానికి ఉద్దేశించిన ఈకాలంలో ప్రతిపక్షాలనూ, శత్రువులు అనుకున్నవారిని నిరంకుశంగా అణచివేశారు. పత్రికలకు స్వేఛ లేదు. ప్రజలకు స్వాతంత్ర్యం లేదు. కానీ, అదే సమయంలో భారతదేశంలో ప్రభుత్వ అధికారుల అసలత్వం, అంతర్గత రాజకీయ కుమ్ములాటలు, క్రమశిక్షణా లోపం వంటివి కూడా తగ్గిపోయాయి. వెంగళరావు గారికి ఆ కాలంలో రాజకీయంగా ఎదురు లేదు. ఇందిరాగాంధీ, ఆయన కుమారుడు సంజయ్ గాంధీల సంపూర?మైన ఆశీస్సులతో వెంగళరావు గారి ప్రభ వెలిగింది. ఎమర్జెన్సీ కాలంలో ఏదైనా దేశానికి ప్రయోజన కరమైనవి సాధించాలని కూడా తపన ఇందిరా, సంజయ్‌లకు ఉండేది. లేకుంటే ఎమర్జెన్సీ పెట్టినందువల్ల వచ్చిన వ్యతిరేకతతో మోహం పగులు తుందన్నది భయమూ, ఎమర్జెన్సీలో ఎంత సాధించామో చూడండని చెప్పి ప్రజలలో పలుకుబడి సాధించాలన్న ఆశ ఉండేవి అనుకుంటాను. ఇది సాధించడానికి సమర్థులైన ముఖ్యమంత్రులు అవసరం. వెంగళరావు గారి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దీరకాలికంగా ఎన్నో ప్రయోజనాలు కలిగించింది.

# కేఈసీలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు

### బీసీఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ బి సి నాగరాజ్



చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ) ఆగస్టు 22 కుప్పం : కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 2%ఎ%- 25 జాతీయస్థాయి సాంకేతిక సదస్సు బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బీసీ నాగరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కుప్పం ఇంజినీరింగ్ కళాశాల యు జి సి అటానామస్, సి ఎస్ ఈ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్స్, మిషన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయస్థాయి సాంకేతిక సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్, వెబ్ కోడింగ్, ప్రాజెక్ట్ ఎక్స్ పో వంటి టెక్నికల్ ఈవెంట్స్ తో పాటు లోగో ఐడెంటిఫికేషన్, ట్రెజర్ హంట్, ఫోటోగ్రఫీ, ఫ్రీ ఫైర్, డంప్ శరడేస్ వంటి నాన్ టెక్నికల్ ఈవెంట్స్ కూడా నిర్వహించారు. కళాశాల వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ బి.సి నాగరాజ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... కఠిన శ్రమ, స ృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం , పరిశోధన ఆవిష్కరణ పట్ల ఆసక్తిని పెంపొందిస్తుంది అన్నారు. విజేతలకు నగదు బహుమతులు రూ. 20 వేలు వరకు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్, విభాగధిపతులు, అధ్యాపకులు, కరా?టక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ నుండి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజలకు ఇబ్బందులు లేకుండా వినాయక చవితి నిర్వహించండి: డీఎస్పీ రామాంజి నాయక్"



వెలుగోడు, ఆగస్టు 22 (పల్లె వెలుగు గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణం ఆగస్టులో నిర్వహించాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్. వెలుగోడు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సురేష్ అధ్యక్షతన గణేష్ ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీఎస్పీ రామాంజి నాయక్, సీఐ సురేష్ కుమార్ రెడ్డి పాల్గొని సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ,వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునేందుకు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని వారు సూచించారు. అలాగే గణేష్ ఉత్సవ్.నెట్ పోర్టల్లో నమోదు , విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవడం, అగ్ని ప్రమాద నివారణ చర్యలు తీసుకోవడం నిర్వాహకుల బాధ్యతగా అన్నారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. అదేవిధంగా మండపాల వద్ద పారిశుద్ధ్యం పాటించాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకున్నారు. ముఖ్యంగా డిజే సౌండ్ బాక్స్‌లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు పూర్తి బాధ్యత నిర్వాహకులదే అని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో శాంతి కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఒంటరితనం మీలోని అనంత శక్తిని ఆవిష్కరించే ఆధ్యాత్మిక ప్రయాణం.

మంత్రాలయం ఆగష్టు22 పల్లె వెలుగు (ప్రతినిధి) ఒంటరితనం అనేది ఒక వరం, ఒక సౌందర్యం, ఒక అదుతేమైన అవకాశం. ఈమాటలు చదివినప్పుడు మనలో చాలామంది ఆశ్చర్య పోవచ్చు. ఎందుకంటే, సమాజం ఒంటరితనాన్ని తరచూ ఒక శాపంగా, ఒక లోపంగా చూస్తుంది. కానీ, నిజానికి ఒంటరిగా ఉండటం అనేది మీలోని లోతైన శక్తులను, జ్ఞానాన్ని, స ృజనాత్మకతను ఆవిష్కరించే ఒక గొప్ప అవకాశం. ఒంటరి తనం: ఒక ఆధ్యాత్మిక ప్రయాణం ప్రాచీన భారతీయ సంప్రదాయంలో, ఒంటరితనం లేదా ఏకాంతం ఒక ఆధ్యాత్మిక సాధనగా పరిగణించబడింది. ఎళీళీషులు, మునులు, తాత్వికులు హిమాలయాల గుహలలో, అడవులలో ఒంటరిగా గడిపిన సమయం లోనే విశ్వరహస్యాలను అర్థం చేసుకున్నారు. ఉదాహరణకు ఆది శంకరాచార్యులు తమ ఆధ్యాత్మిక ప్రయాణంలో ఏకాంతంలో గడిపిన సమయం ద్వారా అద్వైత వేదాంతాన్ని ప్రపంచానికి అందించారు. అలాగే, బుద్ధుడు బోధివ ృక్షం కింద ఒంటరిగా ధ్యానంలో మునిగినప్పుడే జ్ఞానోదయం పొందారు. ఈ ఉదాహరణలు చెబుతున్నది ఒకటే ఒంటరి తనం మనల్ని మనలోకి తీసుకెళ్తుంది, మన స్వంత ఆత్మతో సంభాషణకు దారి తీస్తుంది. ఆధునిక కాలంలో కూడా ఈ ఆలోచనకు బలం చేకూర్చే ఉదాహరణలు ఉన్నాయి. అంతర్జాతీయంగా, రచయితలు, కళాకారులు, శాస్త్రవేత్తలు తమ స ృజనాత్మ కతను ఒంటరి తనంలోనే కనుగొన్నారు. ఉదాహరణకు, ఐజాక్ న్యూటన్ తన గొప్ప ఆవిష్కరణలను చేసిన సమయంలో ఒంటరిగా గడిపిన సమయం ఎక్కువగా ఉండేది. అలాగే, రచయిత్రి జేకే రౌలింగ్ "హ్యారీ పాటర్" సిరీస్‌ను రాసినప్పుడు కేఫ్‌లలో ఒంటరిగా కూర్చొని రాసిన క్షణాలు తన స ృజనాత్మకతకు పునాదిగా నిలిచాయని చెప్పింది. ఈ ఉదాహరణలు చెబుతున్నది ఒకటే ఒంటరితనం మనలోని క్రియేటివిటీని, ఆలోచనలను పొంగిపొర్లేలా చేస్తుంది. మనోవిజ్ఞాన శాస్త్రం ఏం చెబుతోంది? మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు ఒంటరితనాన్ని ఒక సానుకూల భావనగా చూస్తున్నారు. ప్రముఖ మనస్తత్వవేత్త కార్ల్ జంగ్ ప్రకారం, ఒంటరితనం మనలోని "స్వీయం"ను అర్థం చేసుకోవడానికి ఒక శక్తివంత మైన సాధనం. ఒంటరిగా ఉన్నప్పుడు, మనం బయటి ప్రపంచం యొక్క అంచనాల నుండి విముక్తి పొందుతాం. ఇది మనకు మన స్వంత ఆలోచనలతో, భావోద్వేగాలతో కనెక్ట్ అయ్యే అవకాశం ఇస్తుంది. ఒక అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, ఒంటరిగా గడిపే సమయం స్వీయ అవగాహన మరియు భావోద్వేగ స్థిరత్వాన్ని పెంచుతుంది. తెలుగు సమాజంలో కూడా ఈభావనకు ఉదాహరణలు కనిపిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో, రైతులు తమ పొలాల్లో ఒంటరిగా పనిచేస్తూ, ప్రక ృతితో సంభాషిస్తూ, తమ ఆలోచనలతో సమయం గడుపుతారు. ఈ ఒంటరితనం వారికి శాంతిని, ధైర్యాన్ని ఇస్తుంది. ఉదాహరణకు, మా నాన్న ఎప్పుడూ చెప్పేవాడు. ఆ మాటలు గుర్తుంచు కోదగినవి: నేను నా పొలంలో ఒంటరిగా ఉన్నప్పుడు, నామనసు ప్రశాంతంగా ఉంటుంది. నా సమస్యలకు నేనే సమాధానాలు వెతుక్కుంటా. ఇది ఒంటరితనం యొక్క శక్తిని స్పష్టంగా చూపిస్తుంది. ఒంటరితనం యొక్క ఆధునిక ద ృక్కోణం ఆధునిక ప్రపంచంలో ఒంటరి తనం అనేది ఒక లగ్జరీగా మారింది. నిరంతరం సోషల్ మీడియా, ఫోన్లు, బిజీ లైఫ్‌స్టైల్‌లతో నిండిన ఈ రోజుల్లో, మనకు మన కోసం సమయం దొరకడం అరుదు. కానీ, ఈ ఒంటరితనాన్ని ఎంబ్రేస్ చేసుకున్నవారు తమలో అదుతేమైన మార్పులను చూశారు. ఉదాహరణకు, జపాన్‌లో "హికికోమోరి" అనే ఒక సామాజిక ధోరణి ఉంది, ఇక్కడ కొందరు యువత స్వీయ అన్వేషణ కోసం సమాజం నుండి తాము విడిగా ఉంటారు. ఈ ఒంటరితనం వారికి తమ గురించి లోతుగా ఆలోచించే అవకాశం ఇస్తుంది. అలాగే, తెలుగు నగరాల్లో యువత ఒంటరిగా కాఫీ షాపుల్లో, పార్కుల్లో సమయం గడుపుతూ, తమ ఆలోచనలను డైరీలలో రాసుకుంటూ, తమ లక్ష్యాలను స్పష్టం చేసుకుంటున్నారు. హైదరాబాద్‌లోని ఒక ఐటి ప్రొఫెషనల్ అయిన సునీత చెప్పిన మాటలు గమనించండి: వీకెండ్స్‌లో నేను ఒంటరిగా నా ఫేవరెట్ కాఫీ షాప్‌లో కూర్చొని బుక్ చదువుతాను. ఆ సమయంలో నాకు నేను దొరుకుతాను. ఇది ఒంటరితనం యొక్క ఆధునిక రూపయమన బిజీ లైఫ్‌లో మనకు మనం ఇచ్చే ఒక బహుమతి. ఒంటరితనం: ఒక సంతోష ప్రవాహం ఒంటరి తనం అనేది ఇతరులపై ఆధారపడకుండా సంతోషాన్ని కనుగొనే కళ. మనం ఒంటరిగా ఉన్నప్పుడు, మన అవసరాలకు ప్రాధాన్యత ఇస్తాం, మన ఆలోచనలతో సమయం గడుపుతాం, మన సమస్యలకు మనమే పరిష్కారాలు వెతుకుతాం.

ఇది మనలో సముద్రమంత ధైర్యాన్ని నింపుతుంది. ఎందుకంటే, ఇతరులు ఏమనుకుంటారో అనే భయం లేకుండా మనం స్వేఛగా ఉంటాం. అంతర్జాతీయ రీసెర్చ్ జర్నల్స్‌లో ప్రచురితమైన అధ్యయనాల ప్రకారం, ఒంటరిగా గడిపే సమయం మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది, స్ట్రెస్‌ను తగ్గిస్తుంది, మరియు స ృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తుంది. తెలుగు సాహిత్యంలో కూడా ఈ భావనను గొప్పగా చెప్పారు. కవి గురజాడ అప్పారావు రాసిన కన్యశుల్కం లోని పాత్రలు కూడా తమ ఒంటరితనంలో తమ లోపాలను, బలాలను అర్థం చేసుకునే క్షణాలు ఉన్నాయి.

ముగింపు. ఒంటరితనం అనేది ఒక శాపం కాదు, ఒక వరం. ఇది మనలోని ఆధ్యాత్మిక, మానసిక, స ృజనాత్మక శక్తులను ఆవిష్కరించే అవకాశం. ప్రాచీన ఎళీళీషుల నుండి ఆధునిక కళాకారుల వరకు, గ్రామీణ రైతుల నుండి నగర యువత వరకు ఒంటరి తనం అనేది స్వీయ అన్వేషణకు ఒక బంగారు ద్వారం. కాబట్టి, కొంచెం సమయం తీసుకొని, మీతో మీరు సంభాషించండి. మీ లోపలి శాంతిని,ధైర్యాన్ని, సంతోషాన్ని కనుగొనండి. ఒంటరితనం అనేది మీకు మీరు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి దాన్ని సద్విని యోగం చేసుకోండి!

# శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ మొదటి సంవత్సరం డిగ్రీలో చేరుటకు అడ్మిషన్ల ప్రక్రియ:

### కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి



శిరివెళ్ళ:- మండల పరిధిలోని ఎర్రగుంట్ల శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా మొదటి సంవత్సరం డిగ్రీలో చేయుటకు అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుంది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రావతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 బి26 సంవత్సరం మొదటి సంవత్సరం డిగ్రీలో చేరుటకు ఆన్లైన్ ఆఫ్ లైన్ ద్వారా అడ్మిషన్లు కొనసాగుతున్నాయని , ఎర్రగుంట్ల,శి రివెళ్ళ ,యాళ్ళూరు రుద్రవరం గ్రామాల పరిసర ప్రాంతాలలో ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు వెంటనే తమ దరఖాస్తు ఫారములను ఇచ్చి మొదటి సంవత్సరంలో డిగ్రీలో అడ్మిషన్లు పొందవచ్చునని తెలియజేశారు. వెబ్సైటు లింకు ద్వారా ఫీ ప్రొసెసింగ్ చెల్లించి కూడా అడ్మిషన్లు పొందవచ్చునని ఓసి వారు 400 రూపాయలు, బిసి వారు 300 రూపాయలు ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 200 రూపాయలు ప్రొసెసెంగ్ ఫీజు చెల్లించ వలయునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి తెలిపారు. కళాశాలలో ఫస్ట్ బి ఎ హానర్స్ హిస్టరీ ,2 ఫస్ట్ బి ఎస్ సి హానర్స్ కెమిస్ట్రీ ,3 ఫస్ట్ బీఎస్సీ హానర్స్ కంప్యూటర్ సైన్స్ ,4. ఫస్ట్ బి ఎస్ సి హానర్స్ జువాలజీ ,5. ఫస్ట్ బీకాం హానర్స్ కంప్యూటర్ అప్లికేషన్స్. పైన తెలిపిన కోర్సులలో చేరిన వారు వెంటనే తరగతులకు హాజరు కావచ్చు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి తెలిపారు.

# తేటతేనెలొలుకు తెలుగు తేజం సిరివెన్నల సీతారామశాస్త్రి.

మంత్రాలయం ఆగష్టు22 (పల్లె వెలుగు ప్రతినిధి) తేటతేనియలొలుకు తెలుగు తేజం మరణమైన జీవితాన అడుగు అడుగునా అంటూ ఒక వేదాంతిలా ప్రశ్నించిన సిరివెన్నెల.నీరసించి నిలిచిపోతే నిమిషమైన నీది కాదు

బ్రతుకు అంటే నిత్య ఘర్షణ అంటూ ఒక ఆచార్యుడిలా చైతన్యం కలిగించి,దేహముంది ప్రాణముంది నెత్తురుంది సత్తువుంది ఇంతకన్న సైన్యముందునా అని ప్రబోధిస్తూ ఒక నాయకుడిలా ముందుండి నడిపిస్తారు.ఇక తరలిరాద తనే వసంతం తనదరికి రానివనాల కోసం అన్న పాట ప్రతీ తెలుగు గుండెనీ తట్టిలేపే పాట. సినీసాహితీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పాట. ఆ పాటలో కూడా వెన్నెల దీపం కొందరిదా? అని ప్రశ్నించి అడవిని సైతం వెలుగు కదా అన్న ఆలోచనను మాకు కలిగిస్తారు. అలానే బ్రతుకున లేని శ ృతి కలదా? అని ప్రశ్నిస్తూనే "ఎదసడిలోనే లయలేదా" అని ప్రశ్నలా కనిపించే జవాబునీ ఇచ్చేస్తారు. అయినా ప్రబోధగీతం అనగానే మీలో ఉత్సాహం ఉరకలేస్తుంది. మాకోసం మీ కలం పరుగులు పెడుతుంది.

తన వేళ్ళే సంకెళ్ళై కదల లేని మొక్కలా, ఆమనికై ఎదురు చూస్తు ఆగిపోకు ఎక్కడా" అంటూనే, మరి ఆగిపోకుండా సాగిపోవడానికి ఏమిటి సూర్తే అన్న ప్రశ్నకు సమాధానంగా అవధి లేని అందముంది అవనికి నలు దిక్కులా ఆనందపు గాలివాలు నడపనీ నిన్నిలా అంటారు. ఇక ఎంతవరకు ఎందుకొరకు ఇంత పరుగు అని అడక్కు అన్న పాట తెలుగు సినిమా పాటలలో హిమాలయా శిఖరం వంటి పాట. "నీలో ఉన్న ఆత్మ మిగిలిన వారిలో ఉన్న ఆత్మా ఒక్కటే అన్న శంకారచార్యుల అద్వైతాన్ని. కనపడేవెన్నెన్ని కెరటాలు కలగలిపి సముద్రమంటారు. అడగరే ఒక్కొక్క అల పేరు అంటూ తేలికమాటలలో చెప్పేశారు.నువ్వు చూసే ప్రపంచం నీదే. నీప్రక్కవాడు చూసే ప్రపంచం వాడిదే. ఎవడి ద ృష్టి కోణంబట్టి వాడి ప్రపంచం ఉంటుందంటాడు జిడ్డు క ృష?మూర్తి. ఆ మాటలనే మీరు మనసులో నీవైన భావాలే బయట కనిపిస్తాయి ద ృశ్యాలై, నీడలు నిజాల సాక్ష్యాలే అంటారు. ఇంకా శత్రువులు నీలోని లోపాలే స్నేహితులు నీకున్న ఇష్టాలే ఎళీళీతువులు నీ భావ చిత్రాలే అంటూ ఆ భావనకు పరిపూర?త నిస్తారు. పుటక చావు రెండే రెండు నీకవి సొంతం కావు పోనీ" అంటారు. అంతటితో ఆగరు. పుట్టుకను చావును నువ్వు ఎలానూ నియంత్రించలేవు. కానీ ఆమధ్యలో ఉన్న జీవితాన్ని రంగులమయం చేసుకోగలవు అని చెబుతూ ఆ పాటకు ముగింపునిస్తారు. మీరు వ్రాసుకున్నట్టే మీరు మీజీవితాన్ని రంగురంగుల పాటలతో అలంక రించుకున్నారు. నాజీవితమే నా సందేశం అన్న మహాత్ముడి రీతిగానే. "నాపాటే నాసందేశం" అంటూ మాకు ఉద్బోధ చేసి, చిరంజీవి అయిన మీ పాటను మాకు తోడుగా ఇచ్చి ఠీవీగా వెళ్ళిపోయారు. ఒకప్పుడు స్కూల్ ఇంటర్వెల్‌లో పరిగెత్తుకువెళ్ళి కొనుక్కున్న రేగొడియంలా, సినిమా ఇంటర్వెల్‌లో మురిసిపోతూ మెలమెల్లగా తాగిన గోల్డ్‌స్పాట్‌లా, ప్రతీనెలా నాన్నగారు కొనితెచ్చే చందమామ పుస్తకంలా, ప్రతీరాత్రీ నాయనమ్మ నిద్రబుచ్చుతూ చెప్పే కమ్మని కథలా, మీరు కూడా మాకిప్పుడు ఒక మధుర జ్ఞాపకంగానే మిగిలిపోయారు. పునర్జన్మ సిద్ధాంతాన్ని నమ్మనివారి ద ృష్టిలోనే కాదు, నమ్మేవారి ద ృష్టిలో మీకు పునర్జన్మ లేదు. ఎందుకంటే

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడి - ఏడుగురునీ అదుపులోకి తీసుకున్న పోలీసులు

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 22( నంది పత్రిక ) ఏటూరు నాగారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో బండారి సమ్మయ్య ఇంటి వద్ద పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందగ ఏటూరు నాగారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 7 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2,150 నగదు మరియు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాటలో దొరికిన 7 మంది కందికర్ల రమేష్, తుమ్మల క ృష?, ఆకు నూరి వెంకటేశ్వర్లు, పల్నాటి పోషాలు, జేజేల నరేష్, బోట కృష? మరియు బండారి సమ్మయ్య లను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్, ట్రైనీ ఎస్సైలు నరేష్ , రచిత్ర లు, కానిస్టేబుల్ ధ ృవ, విక్రమ్ లు పాల్గొన్నారు.




# ఘనంగా స్టైలస్ ఫర్నిచర్ 4వ వార్షికోత్సవ వేడుకలు



మల్కాజిగిరి పల్లె వెలుగు 22: స్టైలస్ ఫర్నిచర్ తమ 4వ వార్షికోత్సవాన్ని ఆర్టీసీ కాలనీ, తిరుమలగిరిలో అత్యంత వైభవంగా జరుపుకుంది. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ మరియు యజమాని కిరణ్ కుమార్ విలోమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్య అతిథిగా మైనంపల్లి హనుమంతరావు హాజరై, తమ ఆశీర్వాదాలతో పాటు స్టైలస్ ఫర్నిచర్ యొక్క నాణ్యమైన సేవలను ప్రశంసించారు. వెంకటేష్ యాదవ్, అశోక్ గౌడ్, జి.కె. శ్రీనివాస్, సంపత్ కుమార్, ఆనంద్, పి. కుమారస్వామి, నాగరాజు, రవీందర్, పరశురామ్, అంజి, సూర్య, సంతోష్, హరి, శివుడు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని, కార్యక్రమానికి మరింత శోభను జోడించారు.స్టైలస్ ఫర్నిచర్ గత నాలుగు సంవత్సరాలుగా కస్టమర్లకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన ఫర్నిచర్‌ను అందిస్తూ, స్థానిక సమాజంలో గొప్ప గుర్తింపు పొందింది. ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా, స్టైలస్ ఫర్నిచర్ తమ కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు మరియు డిస్కౌంట్లను ప్రకటించింది, ఇది వినియోగదారుల ఆదరణను మరింత పెంచింది. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు స్టైలస్ ఫర్నిచర్ యొక్క విజయవంతమైన ప్రయాణాన్ని మరియు భవిష్యత్తు లక్ష్యాలను కొనియాడారు.

# మహబూబాబాద్ లో యూరియా కొరత లేకుండా చూడాలి.

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలతో ఎమ్మెల్యే భేటి. తెలంగాణ రైతులపై బిజెపి ప్రభుత్వం కుట్ర. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్.

**కేసముద్రం, ఆగస్ట్ 22 పల్లె వెలుగు ):** మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రతి రైతుకు యూరియా అందించేందుకు ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. ఈ మేరకు త్వరలో యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. దీనికి మంత్రి తుమ్మల స్పందిస్తూ ఎమ్మెల్యే కోరిక మేరకు యూరియా కొరత లేకుండా చూస్తామని, అందరికి సరిపడా యూరియా ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు అధైర్య పడవద్దని, రాజకీయాల ఉచ్చులో, మాయలో పడొద్దని సూచించారు.



# నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు.

## సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ .






**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామక ృష? డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహనకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ అభివ ృద్ధి చెందుతున్న సందరరేగా సైబర్ నేరాల పట్ల విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండడంతో పాటు మీ తల్లిదండ్రులు, మీ స్నేహితులు బంధువులు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రజలు స్వీయ నియంత్రణ కోల్పోయి సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతున్నారు. తక్కువ ఇన్వెస్ట్మెంట్ తో ఎక్కువ డబ్బులు వస్తాయని, సులువుగా డబ్బులు సంపాదించాలని అత్యాశకు పోయి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకుంటున్నారు. తెలియని వ్యక్తులతో సోషల్ మీడియా ప్లాటారేం నందు అనగా వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రాము లో చాటింగ్ చేయవద్దు. మోసపూరిత ఏ పీ కె ఫైల్, ఈ మెయిల్స్,ఇతర యాప్‌లు, లింకులు మొదలగు వాటి ద్వారా హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు.విద్యార్థులు అనవసర లింక్‌లను, అప్లికేషను లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు గురించి వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని లేదా %షుషు.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలన్నారు.

# ఇంచర్ల గ్రామంలో పనుల జాతర - 2025'' కార్యక్రమం ప్రారంభం

## ములుగు ఎంపీడీవో రామకృష్ణ ఏపీవో సునీత

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 22 :( పల్లె వెలుగు )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పనుల జాతర %--% 2025'' కార్యక్రమంలో భాగంగా ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో పశువుల షెడ్డునిర్మాణపనులను .ములుగు ఎంపీడీవో రామక ృష?,ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శి అరుణ్, ప్రారంభించారు. అనంతరం ఈసందర్భంగా ఇంచర్ల గ్రామపంచాయతీ ఆవరణలో ఉపాధి హామీ పని కార్మికులైన ఎ.పద్మ, డి.స్రవంతి, యం.ప్రమీల లకు సన్మానం చేశారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రి సీతక్క 2,198.83 కోట్ల పనులకు నిధులను మంజూరు చేశారని ప్రజా సంక్షేమం కోసం, గ్రామాల అభివ ృద్ధి కోసం,ప్రజా అవసరాల కోసం, పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివ ృద్ధిలో భాగంగా పనుల జాతర - 2025 మొదలైందని తెలిపారు. ప్రజల అవసరాల కోసం అంగన్వాడి భవనాల నిర్మాణం,గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం,పశువుల కొట్టాలు,కోళ్ళ షెడ్ల నిర్మాణం (100 కోళ్ళు),గొర్ల / మేకల షెడ్ల నిర్మాణం,బావుల త్రవ్వకం,ఫారం పాండుల నిర్మాణం,ప్రభుత్వ పాఠశాలలో మారుగుదొడ్ల నిర్మాణం,వ్యవసాయ పొలాలకు మట్టి రోడ్ల నిర్మాణం,ప్రభుత్వ భవనాల లో వర్షపు నీటి సేకరణ షిట్ల నిర్మాణం,నీటి నిల్వ కుంటనిర్మాణం,ఉమ్మడి భూములలో చేపల చేరువల నిర్మాణం, ఖండిత కందకాలు మరియు నీటి నిల్వ కందకాలు,చెక్ డామ్ / ఊట కుంటలు,నర్సరీల పెంపకం,ఈత మరియు ఇతరాత్ర వ్యక్తిగత మొక్కల పెంపకం,అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణం కు మొత్తం రూపాయలు 2,198.83 కోట్ల రాష్ట్ర ప్రభుత్వం పనులకు నిధులను మంజూరు చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచర్ల ఫీల్డ్ అసిస్టెంట్ సిహెచ్ జలజ, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్, జె సదయ్య, ఇంజనీర్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కరోబార్ కే సురేందర్, పిఏసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు, మాజీ ఎంపిటిసి శానబోయిన అశోక్, మాజీ సర్పంచ్ మట్టివాడ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా పనుల జాతర - 25, కార్యక్రమం

## - అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు.
## - దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ప్రభుత్వం,
## పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం
## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 22( పల్లె వెలుగు )** రాష్ట్రవ్యాప్తంగా పనుల జాతర-2025, కార్యక్రమంలో భాగంగా పనులప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క. పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు భూమి పూజలు చేసిన మంత్రి సీతక్క. కొత్తగా చేపట్టే పనుల భూమి పూజా కార్యక్రమాలు చేశారు శుక్రవారం కొత్తగూడ, గంగారం మండల కేంద్రలలో వివిధ అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన, చేసి హరితహారం కార్యక్రమంలో మొక్క నాటారు, అనంతరం గంగారం రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు, కొత్తగూడ మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు,తిరుమలగండి - పూట్టల భూపతి గ్రామాల మధ్య 1,కొట్టి 60 లక్షలతో నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, గంగారం హాస్టల్ గుంపు, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోసారు,1, కోటి 50 లక్షల నిధులతో నిర్మించనున్న గంగారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసారు,గంగారం కేంద్రంలోనీ రైతు వేదికలో మండలానికి చెందిన (825) లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసారు, ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనుల జాతర - 25, కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని, గ్రామాల అభివ ృద్ధికి క ృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, బీమా, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వడ్డీలేని రుణాలు, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహ లక్ష్మీ పథకం అమలు, గ ృహ జ్యోతి పథకం కింద 500 లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు,గతంలో రేషన్ కార్డులు పంపిణీ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక అభివ ృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బస్ లు, పెట్రోల్ పంపులు నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, చేస్తుందన్నారు, గంగారం మండలంలో మహిళల ఆర్థిక అభివ ృద్ధి కోసం సోలార్ ఉత్పత్తి, కోళ్ళ ఫామ్ హార్టికల్చర్ వ్యవసాయ, సహకార, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఉత్పత్తుల వినియోగం పై తదితర రంగాల్లో ఉపాధి అవకాశలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంత్రి అన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా యూరియాపంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి కొరత నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ క ృష?వేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఎసఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తహసిల్దార్ బాల క ృష?, ఏంపిడిఓ మున్నార్, ఈఈ ట్రైబల్ వెలోరే, పంచాయతీ రాజ్, వీరభద్రం, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు



# విద్య, వైద్యం, సంక్షేమ హాస్టల్ లో అన్ని ఆకస్మిక తనిఖీలే.



## అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 22 ( నంది పత్రిక )** జిల్లాలో విద్య, వైద్యం, సంక్షేమ హాస్టల్ లో జిల్లా అధికారులచే ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. తనిఖీలు చేపట్టినప్పుడు ఉద్యోగులు అందుబాటులో లేకపోయిన, హాస్టల్ లో మెను అమలు చేయకపోయినా, సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.శుక్రవారంమంగపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందరరేగా కలెక్టర్ పాఠశాలలో క్లాసు రూమ్ లను, డైనింగ్ హాలు ను పరిశీలించారు. విద్యార్థులతో సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్‌బి పేషంట్ వార్డును ,ల్యాబ్ టెక్నీషియన్ గదిని, డెలివరీ రూమును, మందుల నిలువలు గదిని, ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వద్దకెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్, మందుల నిల్వాలా గదులను పరిశీలించి, వైద్య సేవలకు సరిపడా మందులు, ఎమర్జెన్సీ మందుల నిల్వలను ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలని, జ్వరముతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి టెస్టులను చేయాలని సూచించారు. మండల ఆరోగ్య కేంద్రం పరిధిలోని విద్యార్థిని- విద్యార్థుల వసతి గ ృహాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని, గ్రామాలలో కూడా అవసర నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్ని ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు, గ్రామాలలో అమలు తీరును వైద్యాధికారులు, సూపర్వైజర్స్ నిరంతరం పర్యవేక్షించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, ఎం పి ఓ శ్రీనివాస్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్. స్వప్నిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, సూపర్వైజర్స్ ముత్తమ్మ , పద్మ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను చేసేందుకే పనుల జాతర.

## పనుల జాతర కార్యక్రమం 2025 - చిన్నబోయినపల్లిలో ఘనంగా ప్రారంభం. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 22 ( పల్లె వెలుగు)** వివిధ రకాల అభివ ృద్ధి పనులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పనుల జాతర కార్యక్రమమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు.శుక్రవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో పనుల జాతర ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు




తో కలిసి ఘనంగా ప్రారంబించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకానికి(ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ) సంబంధించి మొత్తం 266 పనులు చేపట్టబడి ఉన్నాయని, వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్మికుడు రోజుకు రూ. 307 లబ్ది పొందే అవకాశాన్నివినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాల ను ప్రారంభించారు. అదేవిధంగా, వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు.గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన సభ్యులు జాబ్ కార్డు వినియోగించుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక అభివ ృద్ధి సాధించాలన్నారు. కొత్తగా ఎవరికైనా పనులు కావలసిన సందరరేలో, సంబంధిత అధికారులు అవసరమైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు.

ఈ సందరరేగా ఉపాధి హామీ పథకంలో అత్యుత్తమంగా పనిచేసిన కార్మికులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకానికి సేవలందించిన వారు, పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న దివ్యాంగులు తదితరులకు కలెక్టర్ శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ శ్రీనివాస్, ఎం పి ఓ, ఏ పి ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com